



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
నవంబరు 21, 2023

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-




## అవినీతిలో నంబర్‌వన్

కాళేశ్వరం, మిషన్ భగీరథలో రూ. వేల కోట్లు పక్కదారిపట్టాయి

రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బీఆర్‌ఎస్ సర్కారు అవినీతిపై విచారణ

జనగామ, కోరుట్ల, ఉప్పల్ నియోజకవర్గాల పరిధిలో బీజేపీ బహిరంగ సభలు

తెలంగాణ పథకాలు, మిషన్లు.. కేసీఆర్ కుటుంబానికి కమీషన్లు : అమిత్ షా

# కాంగ్రెస్ వస్తే దళారీల రాజ్యమే

### నకిరేకల్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్



నకిరేకల్ వార్తా మిర్రర్: నకిరేకల్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ పాల్గొనడం జరిగింది నకిరేకల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా ఈ ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ రావడం జరిగింది అనంతరం సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ఎన్నికలు ఐదు సంవత్సరాలకు ఒకసారి వస్తాయి హైరానా చెందవద్దు ఆలోచించి గుణగణాలు ఉన్న నాయకున్ని అదేవిధంగా అనుక్షణం ప్రతినిత్యం ప్రజల్లో ప్రజల మధ్య ఉండే నాయకుడిని ప్రజలే ఎంచుకోవాలి 15 సంవత్సరాల చరిత్ర ,10 సంవత్సరాల పాలన బిఆర్ఎస్ పార్టీది ఇది అంతా తెలంగాణ ప్రజల ఆశీర్వాదం తెలంగాణ వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమానికి కృషి చేశాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 200 రూపాయల పెన్షన్ ఉండేది, ముందుగా1000 రూపాయల పెన్షన్ తర్వాత 2000 పెన్షన్ గా బిఆర్ఎస్ ప్రభుత్వం చేయడం జరిగింది మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుంది పింఛన్ ని 5000 రూపాయలు చేసుకుందాం. కంటి వెలుగు కార్యక్రమం చేపట్టి మూడు కోట్ల మందికి కంటి పరీక్షలు చేయించి, ఉచితంగా 80 లక్షల మందికి కంటి అద్దాలను ఇప్పించాము అదేవిధంగా అమ్మవడి కార్యక్రమం, కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, రైతు బీమా ఐదు లక్షలు, మీరు పండించిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసి మీ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుంది ఇదంతా బిఆర్ఎస్ ప్రభుత్వం లో అని మీరు తెలుసుకోవాలి బాపన వెల్లంల ప్రాజెక్టు ట్రయల్ రన్ చేయడం జరిగింది. దానివల్ల కొన్ని లక్షల ఎకరాలు భూమి సాగులోకి వస్తుంది ఆ నీరు తెచ్చే బాధ్యత నాది అని అన్నారు అలాగే ధర్మారెడ్డి కాలువ , పిల్లాయిపల్లి కాల్వ వ పనులు 70% పూర్తయినవి రైతుబంధుని 10000 నుంచి 16,000 చేస్తాం మీరు కూడా చిరుమర్తి లింగయ్య నీ ఎమ్మెల్యే చేయాలి , కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు 24 గంటల కరెంటు కెసిఆర్ వృధాగా ఇస్తున్నాడు మూడు గంటల కరెంటు రైతులకు చాలు అని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు మరి మూడు గంటల తోని పొలాన్ని పండగలుగుతామ అని కేసీఆర్ అన్నారు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దళారీల రాజ్యమే మనకు ధరణి రాజ్యాంగ కావాలి అని కేసీఆర్ అన్నారు మీరు వేసే ఓటు మీ తలరాతను మారుస్తుంది ఎవరు పడితే ఏది చెప్తే అది చేసే రోజులు కాదు మీరు నచ్చి మీరు నచ్చే నాయకుడిని మీరు ఎంచుకోండి అప్పుడే మీకు తర్వాత మారుతుంది ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్.. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బాడుగు లింగయ్య, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, దూదిమెట్ల బాలరాజు కార్పొరేట్ చైర్మన్, ఉద్యమ కారుడు చెరుకు సుధాకర్, గుత్తా అమిత్ రెడ్డి, పూల రవీందర్, మల్లికార్జున్ రెడ్డి గ్రంథాలయం చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, ప్రసన్న రాజ్ జిల్లా నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఎఫ్ఐఆర్ ఎక్కడైనా.. ముందస్తు బెయిల్

- అసాధారణమైన పరిస్థితులలో మాత్రమే చేయాలి
- మార్గదర్శకాలను ప్రస్తావిస్తూ సుప్రీంకోర్టు కీలక ప్రకటన..

10 లో



## ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

- కొత్తగా పెళ్లయిన మహిళలకు లక్షలతో పాటు తులం బంగారం.
- సాగుకు 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్
- ఇది కాంగ్రెస్ మేనిఫెస్టో.. దీనిని కచ్చితంగా అమలు చేస్తాం..
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి

7 లో



## తప్పిన ప్రాణనష్టం

# ఇందిరమ్మ రాజ్యం తెద్దాం



- ఆత్మహత్యలు, నిరుద్యోగంలో తెలంగాణ నంబర్ వన్
- తాగుబోతుల అడ్డాగా మార్చిన ఘనుడు కేసీఆర్
- ప్రజలు కోరుకున్న తెలంగాణ ఇదేనా?
- కేసీఆర్ దురహంకారాన్ని తరిమి కొట్టండి
- ఎన్నికల ప్రచార సభల్లో పీసీసీ చీఫ్ రేవంత్

8 లో



## విభజనతో ఏపీకి తీవ్ర నష్టం



ఈ భేటీలో ప్రస్తావించాల్సిన అంశాలపై అధికారులకు సీఎం జగన్ దిశానిర్దేశం

రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు కావస్తున్నా చట్టంలో అంశాలు అలానే ఉన్నాయి

అధికార వికేంద్రీకరణ, సమగ్రాభివృద్ధిలో భాగంగా 3 రాజధానులను ప్రకటించాం

విశాఖ నుంచి రాయలసీమకు హైస్పీడ్ రైల్ కారిడార్ కావాలి

వీటికి కేంద్రం నుంచి సమగ్ర సహకారం అవసరం..

దీనికోసం సమావేశంలో కేంద్రాన్ని గట్టిగా కోరాలి



## బుల్డోజర్ ప్రభుత్వం కావాలా..

# భూ కబ్జాల ప్రభుత్వం కావాలా

ఆదిలాబాద్ రోడ్‌షోలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

## విశాఖ హార్బర్‌లో భారీ అగ్నిప్రమాదం

రూ.30 కోట్ల నష్టం!.. పాక్షికంగా దెబ్బతిన్న మరో పది బోట్లు

ఫిషింగ్ హార్బర్‌లోని ఓ బోటులో యువకుల పార్టీ!

ఫైనల్‌లో భారత్ ఓటమిపై వారిమధ్య ఘర్షణ!

ఆ క్రమంలో వారున్న బోటులో అగ్ని ప్రమాదం



విశాఖపట్నం, నవంబరు 20 : విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దాదాపు 40 మెకనైజ్డ్ బోట్లు పూర్తిగా కాలిపోగా, మరో పది వరకూ పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ ప్రమాదంలో ప్రాణనష్టం లేనప్పటికీ, సుమారు రూ.30 కోట్ల వరకూ ఆస్తి నష్టం వాటిల్లినట్టు మత్స్యకారులు పేర్కొంటున్నారు. ఒకబోటుపై కొంతమంది యువకులు పార్టీ చేసుకుంటున్నప్పుడు ప్రమాదవశాత్తూ అగ్ని ప్రమాదం సంభవించిందని, దాని నుంచి మంటలు మిగిలిన బోట్లకు వ్యాపించాయని పోలీసులు భావిస్తున్నారు. ఈ ప్రమాదానికి కారకుడిగా అనుమానించి ఒక యూట్యూబర్‌ను అదుపులోకి తీసుకుని విచారించి, అతని ప్రమేయం లేదని ప్రాథమికంగా నిర్ధారణ కావడంతో విడిచిపెట్టేశారు.



## కెఎల్ఆర్ ను బారి మెజారిటీ తో గెలిపించండి

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 19 : మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కి మద్దతుగా రామకృష్ణ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ మరియు శ్రీ కృష్ణ కాలనీ లలో గడపగడపకు తిరుగుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారెంటీ కార్డు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు కు ఓటు వేసి బారి మేజరిటీ తో గెలిపించాలని కోరిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లెంకి ధనరాజ్ గౌడ్,తలాటి రమేష్ భూపాల్ రెడ్డి, నేత,సీపీఐ నరసింహా,యాదయ్య, రాములు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## కెఎల్ అర్ సమక్షంలో బిజెపి నుంచి కాంగ్రెస్ లొ చేరికలు

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 19 : మహేశ్వరం మండలం మొహబ్బాత్ నగర్ కి చెందినపాపా నాయక్ ,శేఖర్ నాయక్ ,బుజ్జెమ్మ,రమేష్,వినోద్ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి సమక్షంలో లో బిజెపి పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.....



## అన్ని వర్గాల గురించి ఆలోచించేది సీఎం కేసీఆర్ మాత్రమేపదేళ్లుగా అభివృద్ధి చేశాం రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తాం ఆశీర్వదించండి

### బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

వార్త మిర్రర్ :జగిత్యాల నవంబర్ 19: జగిత్యాల అభివృద్ధిపై జీవన్ రెడ్డి చర్చకు సిద్ధమా అని అన్ని వర్గాల గురించి ఆలోచించేది సీఎం కేసీఆర్ మాత్రమేనని, పదేళ్లుగా అభివృద్ధి చేశాం రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని నవంబర్ 30న ప్రతి ఒక్కరూ తమవటు హక్కును తప్పక వినియోగించుకోవాలని డా. సంజయ్ కుమార్ ను ఆశీర్వదించి మరోసారి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిపించాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం సాయంత్రం జగిత్యాల జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్లో బిఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ రమణ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాజీ మంత్రి రాజేశం గౌడ్ గార్లతో తో కలసి హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్నారని 2014 అనంతరం రాష్ట్రంలో ప్రజలు అనేక రకాలుగా లబ్ధి పొందుతున్నారని, అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనూ నెంబర్ వన్ గా నిలుస్తుందన్నారు జగిత్యాలను జిల్లా కేంద్రం చేసి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని, మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడంతో జగిత్యాల మెడికల్, ఎడ్యుకేషన్ హబ్ గా మారిందన్నారు బీడీ కార్మికులందరికీ రానున్న రోజుల్లో పెన్షన్లను అందిస్తామని, సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా 3 వేల సహాయం మహిళలకు అందిస్తామని రూ 400కే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు మెరిసే ప్రతి వస్తువు బంగారం కాదని నిత్యం ప్రజల కోసం పనిచేసే డా సంజయ్ కుమార్ ను మరోసారి జగిత్యాల ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే జగిత్యాల పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి మైనార్టీల ఇంటికి పిలవకుండా వెళ్తారని వారు పెట్టిన బిర్యాని తింటారు కానీ వారి అభివృద్ధి గురించి మాత్రం ఆలోచించారని ఎద్దేవా చేశారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి అబద్ధాలు ఆడటం అలవాటుగా మారిందని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ టికెట్లను అమ్ముకున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులే బహిరంగంగా మాట్లాడుతున్నారన్నారు జగిత్యాల లో జరిగిన అభివృద్ధిపై జీవన్ రెడ్డి చర్చకు సిద్ధమా చర్చ స్థలం ఎక్కడో చెప్పాలన్నారు నిత్యం ప్రజల శ్రేయస్సు కోరే సీఎం కేసీఆర్ ను మరోసారి ఆశీర్వదిస్తే రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకుందామని నవంబర్ 30న ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి జగిత్యాల ఎమ్మెల్యేగా డా సంజయ్ కుమార్ ను గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ గోలి శ్రీనివాస్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## జల్పలీ ప్రజా సమస్యలు పరిష్కరిస్తా మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కె ఎల్ ఆర్

వార్త మిర్రర్ నవంబర్ 19 : మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి లో శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించిన కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి తదనంతరం పాదయాత్ర చేసుకుంటూ ప్రజల భాద తెలుసుకుని గెలిచిన తర్వాత సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుగ్గిళ్ల గ్రామంలో బిఆర్ఎస్ విస్తృత ప్రచారం

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 19సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ,ప్రజల కోసం పనిచేసేది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు.నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రసమయి బాలకిషన్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ మరో మారు అధికారంలోకి వస్తే 400 రూపాయలకు గ్యాస్, ప్రతి పేద మహిళలకు 3వేల రూపాయలు, ప్రతి ఇంటికి ఐదు లక్షల భీమా అమలు చేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కొంకటి సురేష్ సీనియర్ నాయకుకు పంతంగి వెంకటేష్ గౌడ్ ,రాజేశ్,శంకర్ బాబు,శంకర్ ,కిరణ్,సంపత్,మల్లేష్, బాబు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు(ఎం)మండలంలో ముమ్మరంగా బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆదివారం రోజు కామునిగూడెం లో ఇంటి ఇంటికి తిరుగుతూ కేసీఆర్ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రస్తుత మేనిఫెస్టోని ప్రజలకు చెప్తూ ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి,రైతు బంధు జిల్లా డైరెక్టర్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్,రైతు కోర్డినేటర్ నాతి రాజు గౌడ్,వార్డు మెంబర్ లోడి లావణ్య మధు గౌడ్,తవిటి పద్మ, తవిటి లక్ష్మీ,మాధవి, పార్టీ సీనియర్ నాయకులు ఎలేందర్,కృష్ణ మూర్తి, శ్రీను, తిరుమల్ రెడ్డి, లింగయ్య, యూత్ నాయకులు నవీన్, వెంకన్న, హమద్, సాయిరామ్, రాజు, సతీష్, మహేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద మృతిడు గట్టు చంద్రయ్య కుటుంబానికి పది వేల ఆర్థిక సహాయం చేసిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఇందిర నగర్ కాలనీకీ చెందిన గట్టు చంద్రయ్య (49)గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రోజు రాత్రి మరణించడం జరిగింది. ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి సహకారం తో 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపిన స్థానిక బీ ఆర్ స్ నాయకులు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, రైతు బంధు మండల కోర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి,జిల్లా డైరెక్టర్ కోరే భిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న,గ్రామ రైతు కొఆర్డినెటర్ నాతి రాజు,సీనియర్ నాయకులు గట్టు శంకర్, గట్టు శేఖర్, శ్రీను,ఇస్తారి,వినయ్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులే ఆయన విజయ సోపానాలు

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దగౌని సతీష్ గౌడ్

ఎల్బీనగర్ 19 నవంబర్ ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అధిక మెజార్టీతో మూడోసారి విజయం సాధించి ముఖ్యమంత్రి కేసీఆర్ పదవీ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ , శ్రీ మల్లికార్జున భక్త సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ జోస్యం చెప్పారు. ఎల్బీనగర్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి మద్దతుగా ఆదివారం సుధీర్ రెడ్డి తో కలిసి మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ యువ నాయకుడు సతీష్ గౌడ్ తనకు సంపూర్ణ మద్దతు తెలపడం అభినంద నీయమని వారికి తన సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని గుర్తు చేశారు. శ్రీ మల్లికార్జున భక్త సమాజం శివ స్వాముల రాష్ట్ర అధ్యక్షుడు బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వహణ అధ్యక్షుడు ముద్దగౌని సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే గా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల రాష్ట్ర ప్రజలు, ఎల్బీనగర్ ప్రజలు టిఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. తాను గత రెండు మూడు రోజులుగా నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహిస్తున్న ప్రచారానికి చక్కటి స్పందన లభిస్తుందని తెలిపారు. ఎల్బీనగర్లో సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనుల తో ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతవ్వడం ఖాయమని సతీష్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో దేవేందర్, గిరి ,సురేందర్, అంజి, విష్ణు, నరేందర్ ,జగన్ పాల్గొన్నారు.



## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో తిమ్మాపురం గ్రామంలో ఇంటింటికి ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో ఆదివారం రోజు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ గడపగడపకు ఎక్కుతు దిగుతూ ఓటర్లను కలిసి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్ తామర పూవ్వు గుర్తుపైన ఓటు వేయాలని ముమ్మరంగా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండి ఉప్పలయ్య,నాగం శేఖర్ రెడ్డి, కొసన నరేష్, కొసన సతీష్, శ్యామల నరేష్, బొంత పరుషారామ్, తోటకూరి నవీన్, తోటకూరి మచ్చగిరి,బొంత అనిల్, బొంత నవీన్,బట్టు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానికుడు ప్రజా సమస్యలు తెలిసిన అందెల శ్రీరాములును అత్యధిక మెజారిటీతో గెలిపించండి

### తుక్కుగూడ మున్సిపల్ చేర్మెన్ కాంటేకర్ మధుమోహన్

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 18 : మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని రావిరాల రెండో వార్డులో ఇంటింటి ప్రచారం పాల్గొన్న తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చేయడం జరిగింది ఈ ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ఈ అధికార పార్టీ చేసినటువంటి దోపిడీ మరియు నల్ల బిల్లులు ఇంటి టెక్స్ ల విషయంలో పూర్తిగా దోపిడీ చేస్తుందని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేయడం జరిగిందని చైర్మన్ తెలిపారు పేదవాడు గూడు కట్టుకుంటే పర్మిషన్ లేదు అనే సాకుతో ఒకటికి 100% అదనపు ఫీజులు వసూలు చేశారని దాంట్లో నిరుపేదల దోచుకున్నారని చైర్మన్ తెలిపారు జిహెచ్ఎంసి లో గ్రామీణ ప్రాంతాలలో లేని నల్ల బిల్లు మున్సిపాలిటీల్లో వసూలు చేశారని ప్రజలకు వివరించారు మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి అందె శ్రీరాములు యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలని కోరారనితెలిపారు



## బీర్ల ఐలన్న గెలుపు కొరకు గడప గడప ప్రచారం చేస్తున్న కాంగ్రెసు పార్టీ నాయకులు

లయాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం 280 వ బూత్ లోని ఓటర్లకు ఎలక్షన్ ఈవీఎం (%జుఎవీ%) పై ఓటు వేసే విధానం పట్ల అవగాహన కల్పిస్తూ ఆలేరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యని గెలిపించాలని ఓటర్లను ఓటు అభ్యర్తిస్తున్న కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో బూత్ ఏజెంట్ మురారిషెట్టి మల్లేశం గుప్తా, వార్డ్ మెంబర్ కోరే మల్లేష్, నాయకులు దిగొజు శ్రీనివాస్ చారీ,తవిటి వెంకన్న , రాగటి సత్యనారయణ, కొంగరి పరుషరములు,జిల్లాల మధు,యాస మురళీ,తొండల అనిల్, జెట్ట అనిల్,లోడి మహేష్,కోరే హరీష్,తదితరులు పాల్గొన్నారు.



## స్కాం ల కాంగ్రెస్ కావాలా.! సంక్షేమ కెసిఆర్ ప్రభుత్వం కావాలా.! సంస్థాన్ ప్రజలు ఆలోచించాలి

### బిఆర్ఎస్ నాయకులు బాకారం నాగరాజు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం ఎంపిటిసి (1 ) 99వ బూత్ పరిధిలో బిఆర్ఎస్ నాయకులు బాకారం నాగరాజు ఆధ్వర్యంలో కుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకు గడపగడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు బాకారం నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నాడని మునుగోడు నియోజకవర్గ ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కారు గుర్తుకు ప్రతి ఒక్కరు ఓటు వేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా ఇన్చార్జి సింగం కృష్ణ గంజి అంజయ్య. బాకారం సాగర్ తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు



## శేరిగూడెంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్‌బీసంస్థాన్ నారాయణపురం మండలంలోని శేరిగూడెం గ్రామంలో కాంగ్రెస్ నేతలు ఇంటి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చేసిన పథకాలను వివరించారు..రేపు రాబోయే సాధారణ ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిపించేలా కృషి చేయాలని మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగిరేల చూడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజ్ఞా నాయక్ గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు



## రాజగోపాల్ రెడ్డి రాజీనామా తోనే మునుగోడు అభివృద్ధి జరిగింది
## చీమిర్యాల లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్‌బీకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా తోనే మునుగోడు అభివృద్ధి జరిగిందని..యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిమిర్యాల గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు ప్రచారం నిర్వహించారు... గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు..రాష్ట్రంలో మునుగోడులో రానున్నది కాంగ్రెస్ పార్టీ అని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి.. మునుగోడు లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని ప్రతి ఒక్క ఓటర్లను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కేసాని రాజు, మోగుదాల నరేష్, సుర్వి ముత్యాలు, సుఖేందర్ రెడ్డి,మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు దౌల గణేష్,కృష్ణారెడ్డి, నవీన్,రజనీకాంత్, మహేష్, పరమేష్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## కూసుకుంట్ల కుటుంబం గడప గడపకు ప్రచారం

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్‌బీసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి కూసుకుంట్ల అరుణ కూతురు, కోడలు స్రవంతి, రమ్య ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి కుసుకుంట ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.. మహిళలకు 400 కే గ్యాస్ సిలిండర్ వస్తున్నాయని వివరించారు. ఆసరా పింఛన్ 5000 అవుతుందని.. అలాగే కళ్యాణ లక్ష్మి ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి విరమళ్ళ భానుమతివెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖబిఆర్ఎస్ పాల్గొన్నారు



## వలిగొండలో కేటీఆర్ రోడ్ షోకు నిరసన సెగ

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 20యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గంలోని వలిగొండ పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఫైళ్ల శేఖర్ రెడ్డి కి మద్దతుగా మంత్రి కేటీఆర్ రోడ్ షోలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగిస్తున్న సమయంలో కొంతమంది నిరుద్యోగ యువకులు ప్లకార్డులతో నిరసన వ్యక్తంచేశారు,భువనగిరి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, కేజీ టు పీజీ ఉచిత విద్య ఏమైందంటూ అనే ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు, దీనితో అసహానానికి గురైన కేటీఆర్ చెత్త వేదవలు అని వార్నింగ్ ఇచ్చారు,ప్లకార్డులతో నిరసన తెలుపుతున్నారని మండిపడ్డారు,అక్కడ నుండి మంత్రి కేటీఆర్ ప్రసంగం ముగించుకుని వెళ్ళిపోయారు, పోలీసులు ఆ యువకులను అదుపులోకి తీసుకున్నారు,దీనితో కొద్దిసేపు ఘర్షణ వాతావరణం ఏర్పడింది ఆ తర్వాత ఇరు వర్గాలను చెదరగొట్టి,ఆ యువకులను వదిలిపెట్టడం జరిగింది.



## కాప్రా లో తెలుగు తమ్ముళ్ల సంబరాలు

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్19:తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి బెయిల్ వచ్చిన సందర్భంగా డాక్టర్ ఎ ఎస్ రావు నగర్ డివిజన్ టి ఎస్ ఐ సి కాలనీలో తెలుగుదేశం పార్టీ తెలనాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.సుప్రీంకోర్టులో బాబుపై పెట్టిన కేసులు అన్ని కొట్టివేయబడి కడిగిన ముత్యంల బయటకు వస్తారని వారన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు టిజికె మూర్తి, మాజీ కౌన్సిలర్ రాములు యాదవ్,తెలంగాణ తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు,తెలంగాణ తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి ప్రోగ్రాం సెక్రటరీ పసల ప్రసాద్, బోళ్ళ వెంకటేష్,శివాజీ,రమేష్,రవి కుమార్, సైదులు, రాజు, మురళి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వార్డులలో జోరు
## అందుకున్న అందుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం

మిర్యాలగూడ, నవంబర్ :- 20 (వార్త మిర్రర్ ) మిర్యాలగూడ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం పెంచింది. గత రెండు రోజులుగా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ,కార్యకర్తలు ప్రచార జోరును పెంచారు. సోమవారం హౌసింగ్ బోర్డ్ కాలనీ 17వ వార్డులో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ గెలుపు కొరకు స్థానిక కౌన్సిలర్ లావూరి రవీ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర నాగునాయక్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు 500 రూపాయలు గ్యాస్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ ,నిరుద్యోలకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ, ఇందిరమ్మ ఇల్లు ద్వారా అర్హులైన అందరికీ ఐదు లక్షల రూపాయలకు పక్కా ఇల్లు నిర్మించడం జరుగుతుందని అన్నారు. మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిఎల్ఆర్ ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి శేఖర్ రెడ్డి ,తిరుపతి రెడ్డి ,అశోక్ చారి మహిళా నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## ఉమ్మడి నల్లగొండ స్కూల్ గేమ్
## ఫెడరేషన్ జిల్లా స్థాయి హాకీ, హ్యాండ్ బాల్ జట్టుల ఎంపిక

మిర్యాలగూడ, నవంబర్ :- 20 ( వార్త మిర్రర్ )ఉుు-నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో సోమవారం ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి 14, 17 సంవత్సరాల బాల,బాలికల హాకీ , హ్యాండ్ బాల్ పవర్ లిఫ్టింగ్ క్రీడలలో నల్గొండ జిల్లా ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బి, బిక్షపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి, వివిధ పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థి విద్యార్థులను పరిచయం చేసుకొని ఎంపిక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల క్రీడ సమాఖ్య రాష్ట్రస్థాయి పోటీలకు మన జిల్లా నుండి ఎంపిక కాపాడిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శిలు జి వాసుదేవరావు , కే ఇందిర , మాజీ స్కూల్ గేమ్స్ కార్యదర్శి కే నర్సిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు వీ రవీందర్ పిడి, ఎం నాగరాజు , ఎండి కరీం, వెంకటేశ్వర్లు , రఘువీర్ సింగ్, యాదయ్య , గఫార్, శ్రీకాంత్ , కేశనాగులు, అనిత, పృధ్వి తదితరులు పాల్గొన్నారు



## ఎన్నికలలో పెట్టుబడి పెట్టి గెలిచిన తర్వాత పదింతలు దోచుకునే నాయకులకు బుద్ధి చెప్పాలి పదేళ్లలో బాస్కర్ రావు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి
## కౌన్సిలర్ గా పనికి రానోడు...ఎమ్మెల్యే గా ఎం చేస్తాడు
## సిపిఎంకు అన్ని వర్గాల ప్రజల మద్దతు

మిర్యాలగూడ, నవంబర్ :-20 (వార్త మిర్రర్ ప్రతినిధి )ఉుుుుుుుుుు- అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడలో ఎర్రజెండా ఎగరడం ఖాయమని సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం మిర్యాలగూడలో ఎన్నికలు ధన బలం, ప్రజాబలం మధ్య పోరాటం జరుగుతుందని అందులో ప్రజాబలం ఉన్న సిపిఎం అభ్యర్థి గెలుపు దాదాపు ఖరారు అయిందన్నారు. పదేళ్లపాటు ఎమ్మెల్యేగా ఉన్న భాస్కర్ రావు నియోజవర్గ అభివృద్ధి ఏం చేశారో ప్రజలందరికీ తెలుసని, కౌన్సిలర్ గా పనికిరాని వాడు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఏం చేస్తాడో మీరే అర్థం చేసుకోవాలని కోరారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పెట్టుబడి పెడుతున్నారని గెలిచాక పదింతలు సంపాదించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను బిఆర్ఎస్ అభ్యర్థి తాను చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఈ పదేళ్ల కాలంలో ఏం అభివృద్ధి కార్యక్రమాలు చేశారో ప్రజలకు వివరించాలని సవాల్ విసిరారు. డబ్బు ఉందని అహంకారంతో ఓట్లను కొనుగోలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ధ్వజమెత్తారు స్థానిక ఎమ్మెల్యే పై నియోజకవర్గంలో తీవ్ర వ్యతిరేకత నెలకొందని ఆరోపించారు. సేవా ముసుగులో రాజకీయం చేస్తూ పల్నాడు రాజకీయాలు చేసేందుకు కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నారని విమర్శించారు. సిపిఎం మద్దతుతో పట్టణంలో రవీంద్ర నగర్ కౌన్సిలర్ గా గెలిపిస్తే ఆ వార్డును ఇప్పటివరకు చూసిన దాఖలాలు లేవని కనీస సౌకర్యాలు తీర్చ లేదన్నారు. కౌన్సిలర్ ఎన్నికల్లో రెండు కోట్లు ఖర్చుపెట్టి వార్డును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి ఆ వార్డు ప్రజలను మోసం చేశారని ఇప్పుడు సేవా ముసుగులో ఎమ్మెల్యే కావాలని చూస్తున్నాడని విమర్శించారు. వార్డు కౌన్సిలర్ కు న్యాయం చేయలేని వారు ఎమ్మెల్యేగా గెలిచి ఏం చేస్తారని ప్రశ్నించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే అసెంబ్లీలో చివరి బెంచ్ లో కూర్చుంటారని కనీసం సమస్యలను ప్రస్తావించేందుకు కూడా అవకాశం దొరకదని చెప్పారు అదే తనను గెలిపించినట్లైతే ముందు సీట్లో కూర్చుంటానని ప్రతిపక్ష నాయకుడి హోదాలో ప్రజా సమస్యలను పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఆ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులు భవిష్యత్తులో పార్టీలు మారమని గ్యారెంటీ ఇవ్వగలరని ప్రశ్నించారు. అదే తనను గెలిపిస్తే పార్టీలు మారకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ఏజెండగా పనిచేస్తానని నియోజవర్గ ప్రజల గౌరవం పెంచే విధంగా వ్యవహరిస్తానని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తీగల సాగర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల నుండి రంగన్నకు విశేష ఆదరణ లభిస్తుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి రంగన్నకు మద్దతు తెలుపుతున్నారని చెప్పారు అందరివాడిగా, అందరికీ అన్నగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పనిచేసే రంగాలను గెలిపించేందుకు ప్రజలు సిద్ధమయ్యారని చెప్పారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆ పార్టీలను ఓడించి బుద్ధి చెప్తారని తెలిపారు. అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు రంగన్నకు అన్ని వర్గాల ప్రజలు మరింత మద్దతు నిలవాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, పరశురాములు, పగిడోజు రామ్మూర్తి, దేశి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ ను అభివృద్ధి చేస్తా ఒక్కసారి ఆదరించండి...బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి
## ఎక్కడ చూసినా స్థానిక సమస్యలే... మేకల సారంగపాణి

సికింద్రాబాద్,వార్త మిర్రర్ నవంబర్ 20.. తనను గెలిపిస్తేసికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగా పాణి అన్నారు. అడ్డగుట్ట డివిజన్ లోని నార్త్ లాలగూడ, కట్టెలామండి, హనుమాన్ టెంపుల్, లిల్లీ మోడల్ హై స్కూల్, శేష్ పహాడ్, శాంతి నగర్ వాటర్ ట్యాంక్,ఎస్ ఎఫ్ స్కూల్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి మేకల సారంగా పాణి మాట్లాడుతూ..పదేళ్లుగా సికింద్రాబాద్ ను పాలించిన స్థానిక ఎమ్మెల్యే ఈ నియోజకవర్గమును అభివృద్ధి చేయటంలో విఫలం చెందాడని తెలిపారు.బిజెపి కి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుంది అని పేర్కొన్నారు. నియోజకవర్గం లో ఏ బస్తీ నీ కూడా అభివృద్ధి చేయలేని సిట్టింగ్ ఎమ్మెల్యే ను మళ్ళీ గెలిపిస్తే మరో ఐదేళ్లు మోసపోతారని ఆరోపించారు.. బిజెపి కేంద్రంలో అనేక ప్రజా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు.దేశ వ్యాప్తంగా మోడీ గాలి వీస్తోందని, తెలంగాణలో బిజెపి సీఎం అభ్యర్థిని ప్రకటించిన ఘనత బిజెపి, మోడీ కే దక్కిందన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా స్థానిక సమస్యలు దర్శనమిస్తున్నాయి తన గెలుపుతో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కల్వకుర్తి అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయండి
### కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది
### యువత బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతా
### కల్వకుర్తిలోని ప్రతి ఎకరాకు సాగునీరు తిసుకోచ్చే
### బాధ్యత నాది: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి
### గ్రామ గ్రామాన కసిరెడ్డి
### నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న ప్రజలు

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 20కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి అని ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం లోని ప్రతి ఎకరాకు సాగునీరు తీసుకొస్తా అని అన్నారు. యువత బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతా అని తెలియజేశారు.తెలంగాణ ఇచ్చిన సోనియమ్మా రుణం తీర్చుకుందామనీ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్ ,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి లు పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల పరిధిలోని కోంద్రి గాని బోడి తండా, మక్తామాధారం, మద్దెలకుంట తండా రావిచేడ్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుకు ఓట్లు వేసి కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని కల్వకుర్తిలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దిశగా నేను కృషి చేస్తానని యువత బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతానని ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కల్వకుర్తి ఇన్చార్జ్ అర్జున్ రెడ్డిలు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని ప్రజలందరి చూపు కాంగ్రెస్ వైపు మళ్లిందని కాంగ్రెస్తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సుసాధ్యమవుతుందని మాయమాటలతో బిఆర్ఎస్, బిజెపిలు ప్రజలను మోసం చేశాయని వారు పేర్కొన్నారు. నవంబర్ 30న కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి ఈవీఎం లో రెండవ నెంబర్ లో ఉన్న చేతి గుర్తుకు కసిరెడ్డి నారాయణరెడ్డి అనే పేరుతో ఉన్న బటను నొక్కితే కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందని వారు ప్రజలకు సూచించారు ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## సంక్షేమ పాలన బిఆర్ఎస్ తోనే సాధ్యం
## మన మండల బిడ్డ మల్లనను ఆశీర్వదించండి
### ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు

నడిగూడెం, వార్త మిర్రర్, నవంబర్ 20రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ తోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందని ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కోదాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అభ్యర్థి, శాసనసభ్యులు,బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపు కోసం గడపగడపకు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి అందాలన్న బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన అనేక సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలన్న, కోదాడ నియోజకవర్గంలో బొల్లం మల్లయ్య యాదవ్ ను గెలిపించాలన్నారు.ప్రతికుటుంబానికి పెద్దన్నగా ఉంటూన్న మండల ముద్దుబిడ్డ మల్లయ్య యాదవ్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయా లన్నారు.30 వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి గడపకు వెళ్లి అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య ,దేవబత్తిని సురేష్ ప్రసాద్, కాసాని వెంకటేశ్వర్లు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, మారుతి ఉపేందర్,దున్న సుధాకర్,భువనగిరి ఉపేందర్,అనంతుల మహేష్ గౌడ్, బొల్లం శీను ,దాసరి శీను, అఫ్జల్, గంగరాజు మండల గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## యువత చూపు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి వైపు

### తలకొండపల్లి మండలంలో దూసుకుపోతున్న హస్తం

### కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన యువత

### కల్వకుర్తి అభివృద్ధి కసిరెడ్డితోనే సాధ్యం

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 20రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని సూర్య నాయక్ తండా,లక్ష్మీ తండా, హర్యానాయక్ తాండాల నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్, బిజెపి పార్టీలు వీడి పెద్ద ఎత్తున యువకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో సోమవారం ఉదయం ఖానాపూర్ ఎమ్మెల్సీ స్వగ్రామంలో యువత కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో యువత అంతా బిఆర్ఎస్ ప్రభుత్వంలో మోసపోయారనీ ఉద్యోగాల పేరుతో కెసిఆర్ మోసం చేసాడనీ వారిని గద్దె దించడమో లక్ష్యంగా యువత ఉజ్వల భవిష్యత్తుకు కాంగ్రెస్ అండగా ఉంటుందని ఎమ్మెల్సీ సూచించారు.యువత ఇ ఎలక్షన్లో ఒక సైనికులా ముందుకు సాగి కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి యువతను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## మల్లారెడ్డి గెలుపుకు చంద్రారెడ్డి ముమ్మర ప్రచారం

నాగారం,వార్త మిర్రర్,నవంబర్19: నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి కోసం నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి గడపగడపకు ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని,ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల కోసము ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని వివరించారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే మల్లారెడ్డిని గెలిపించాలని,ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. 17 వార్డులో ఇంటింటికి ప్రచారం చేస్తూ చిరు వ్యాపారులకు సాయం చేస్తూ బిఆర్ఎస్ అండగా ఉందని గెలిపిస్తే భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,పార్టీ ప్రెసిడెంట్ తేల శ్రీధర్,నాగరాజ్,రాజశేఖర్, అయ్యప్ప,రెడ్యానాయక్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్ మార్కెట్ యార్డు సూపర్వైజర్ శ్రీశైలం తండ్రి మరణం చాలా బాధాకరం

### ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 20షాద్ నగర్ లోని ఆమనగల్ మార్కెట్ సూపర్వైజర్ శ్రీశైలం తండ్రి పరమపదించిన విషయం తెలుసుకొని పార్థీవానికి పూలమాల వేసి నివాళు అర్పించిన మార్కెట్ చెర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి. అనంతరం బాధిత కుటుంబానీ పరామర్శించి అండగా నేనున్నానంటూ ధైర్యం చెప్పడం జరిగింది.





## ప్రజల విశ్వాసం కోల్పోయిన మంత్రి సబితమ్మ

### శిలాఫలకాలపై ఉన్న మక్కువ- ప్రజలపై లేదు

### మహిళలకు 33శాతం రిజర్వేషన్ల ఇచ్చింది బీజేపీనే

### మీర్పేట్ కార్పొరేషన్లలో ఇంటిపన్నులు, నల్లాబిల్లులు తగ్గిస్తాం

### జిల్లెలగూడలో అందెల శ్రీరాములు ప్రచారం

వార్త మిర్రర్... రంగారెడ్డి జిల్లా ప్రతినిధి–మీర్పేట్ కార్పొరేషన్ లో అడ్డగోలుగా వసూల్ చేస్తున్న ఇంటి పన్నులు, నల్లాబిల్లులను బీజేపీ అధికారంలోకి రాగానే వెంటనే తగ్గిస్తామని హామీ ఇచ్చారు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్. సోమవారం గాయత్రి నగర్ శ్రీరామ ఆలయం నుంచి జిల్లెలగూడ వరకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... మంత్రి సబితమ్మకు శిలాఫలకాలపై ఉన్న ప్రేమ–ప్రజలపై లేదన్నారు. గల్లీగల్లీకో బెల్ట్ షాపు, విచ్చల విడి గంజాయి అమ్మకాలు చేస్తున్న ఎక్సైజ్, పోలీస్ శాఖలు నిద్రపోతున్నాయని మండిపడ్డారు. గతంలో ఓ యువకుడు కత్తిపోట్లకు గురై చనిపోతే వారి కుటుంబాన్ని ఇప్పటి వరకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు అందెల శ్రీరాములు యాదవ్. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నర్సింహా, సిద్దాల దశరథ్, స్థానిక కార్పొరేటర్లు మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, హరినాథ్ రెడ్డి, పద్మా నర్సింహాయాదవ్, భీమ్ రాజ్, భిక్షపతిచారి, కరుణానిధి, చెవ్వ శ్రవణ్, జీఎస్ గాజుల మధు, సోమేశ్వర్, సీనియర్ నాయకులు శూల ప్రభాకర్, యాదగిరి యాదవ్, గడ్డం జగన్, జేడీ కుమార్, నాగరాజు, రమేశ్ ముదిరాజ్, సిద్దిపేట ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్, మహిళామోర్చా అధ్యక్షురాలు లీలా రవినాయక్, అనితా నాయక్, రజిని, సుధాకర్, సత్యయ్య, తిరుపతిరెడ్డి సహా బీజేపీ, బీజేవైఎం, మహిళామోర్చా నాయకురాళ్లు పాల్గొన్నారు.



## చందిప్ప మరకత శివాలయంలో పోటెత్తిన భక్తులు

శంకర్‌పల్లి: నవంబర్ 20: (వార్త మిర్రర్ న్యూస్): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన మరకత శివాలయంలో కార్తీక మాస మొదటి సోమవారం కావడంతో భక్తులు పోటెత్తారు. మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు బీర్ల సురేష్ యాదవ్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తొండ స్వరూప రవి, బీర్ల లక్ష్మీ శ్రీనివాస్, సురేష్, దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో ఉసిరి, పిండి, నెయ్యి దీపాలు వెలిగించారు. ఆలయ ఛైర్మన్ సదానందం గౌడ్, కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ చాళుక్య రాజులు స్థాపించిన మహిమగల మరకత శివలింగం అని, భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం అని పేర్కొన్నారు. సికింద్రాబాద్ హైదరాబాద్ రైల్వే స్టేషన్ ల నుండి శంకర్‌పల్లి వరకు రైలు సదుపాయం ఉందని, మెహదీపట్నం నుండి శంకర్‌పల్లి వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉందని, శంకర్‌పల్లి నుండి ఆలయం వరకు ఆటోలు ఉంటాయని తెలిపారు. పక్కల జిల్లాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



## మీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో ఘనంగా శివ సాహెబ్ నగర్ శివాలయంలో మహా పడి పూజ

### శివ పడి పూజ లో పాల్గొన్న ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ 20 నవంబర్ ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో ఘనంగా శివ స్వాముల పూజ నిర్వహించారు. భక్త సమాజం అధ్యక్షులు శివ గురు స్వామి ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శివ పూజలో 2500 స్వాములు పాల్గొన్నారు. ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో శివ మహా పడిపూజ కార్యక్రమంలో ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శివనామ స్మరణంతో ప్రతి వ్యక్తి మానసిక ప్రశాంతతను కోరుకుంటాడని చెప్పారు. అయ్యప్ప శివ స్వాముల దీక్షతో పలువురు యువకులు 41 రోజు దీక్షలు దీక్షను ఆచరించి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని వెల్లడించారు. టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ,కమల సుధీర్ రెడ్డి, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారిని దర్శించుకున్నారు.

## ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

### మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ భద్రాచలం ఆర్టీవో, బందోబస్తు ఏర్పాటు పోలీసు శాఖ చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 20(వార్త మిర్రర్): వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్దేశించిన పనులను నిరంతర పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా మన్ననలను పొందే విధంగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ భద్రాచలం ఆర్డీవో, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని చెప్పారు. లాడ్జి, హెరీటల్ యజమానలనులతో సమావేశం నిర్వహించి ధరల నిర్ణయించాలని డిఎస్ఓ కు సూచించారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. భద్రాచలం, దుమ్ముగూడెం దేవాలయాలతో పాటు భద్రాచలం వంతెన, కరకట్టను విద్యుత్ దీపాలతో అలంకరించాలని చెప్పారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎస్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని చెప్పాడు.. హంస వాసనం తనికి చేసి ధ్రువీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈఈ ని ఆదేసించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలని చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆహార పదార్థాలు నాణ్యతను తనిఖీ చేసి నివేదిక అంది చేయాలని ఆహార తనకి, పౌర సరఫరాల శాఖల అధికారులను ఆదేశించారు. పారిశుద్య కార్యక్రమాలు నిర్వహణకు భద్రాచలం పట్టణాన్ని, పర్ణశాలను జోన్లు గాను విభజించి పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని చెప్పారు. ప్రతి సెక్టార్కు ఏర్పాట్లు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు చెప్పారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేసేందుకు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మంచినీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా సరఫరా చేయు విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను తెలియజేయు విధంగా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ ను ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. భక్తులు వాహనాలను పార్కింగ్ చేసేందుకు వీలుగా పార్కింగ్ స్థలాలకు గుర్తించేందుకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. సబ్ కలెక్టర్, ఏఎస్పీ కార్యాలయాలల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని తెలిపారు. అత్యవసర వైద్యచికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అత్యవసర వైద్య సేవలకు భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో అత్యవసర వార్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. బాణాసంచాలు కాల్చుటలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మహోత్సవ రోజుల్లో 22, 23 తేదీల్లో మద్యం, మాంసాహారాలు విక్రయాలను నిలిపివేయాలని, సమీప జిల్లాలు, రాష్ట్రాల నుండి మద్యం రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆబ్కారి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిఆర్ రవీంద్రనాథ్, దేవస్థానం ఈఓ రమాదేవి, డిపిఓ రమాకాంత్, డిసిఓ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈఈలు భీంలా, వెంకటేశ్వరావు, వైద్యాధికారి డా. శిరీష తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ విద్యార్థుల బాధ్యత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 20పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం విద్యార్థుల బాధ్యత అని ఎస్ఎంసి చైర్మన్ జక్కుల ప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు యువి రమణి అన్నారు. రాయికల్ మండలం భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీల్లో తృతీయ స్థానం సాధించి ప్రతిభ కనబరిచిన 9వ తరగతి విద్యార్థిని బొడ్డుపల్లి రక్షితను సన్మానించారు . అందరు ఇళ్లలో మొక్కలు నాటాలని సూచించారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దాసరి రామస్వామి నీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నయ్య, గంగాధర్, మహేష్ , గంగరాజ తిరుమల శంకరయ్య, కార్తీక్, నరసయ్య శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఎన్ ఎస్ యు ఐ మండల,ఉపాధ్యక్షులుగా మత్యగిరి నియామకం



వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 20 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండమండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన బద్దం మత్స్యగిరిని సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ,ఎన్ఎస్ యుఐ మండల ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగింది,నూతన ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మత్యగిరి మాట్లాడుతూ వలిగొండ ఎన్ఎస్ యుఐ మండల ఉపాధ్యక్షులుగా నాపై నమ్మకంతో నియమించిన ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్ కి నా కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే కాలంలో విద్యార్థుల పక్షాన ఎన్ఎస్ యుఐ సైనికుడిలా ఉండి వారి సమస్యలపై పోరాడుతూ వారికి అండగా నిలబడతానని,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అని అన్నారు,నా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,నాతోటి ఎన్ఎస్ యు ఐ,యూత్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో పోటెత్తిన భక్తులు



శంకర్‌పల్లి: నవంబర్ 20: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మునిసిపల్ పరిధిలోని చిన్నశంకర్‌పల్లి వార్డులో గల శ్రీ రాజరాజేశ్వర శివాలయంలో కార్తీక మాస మొదటి సోమవారం కావడంతో భక్తులు పోటెత్తారు. పట్టణ, మండల ప్రజలు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో ఉసిరి, పిండి, నెయ్యి దీపాలు వెలిగించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక చేయుత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 20రాయికల్ పట్టణం శివాజీ నగర్ లోని అమ్మ నాన్న లేని నిరుపేద కుటుంబానికి చెందిన జుంజురి సంధ్యకు ఈనెల 25న వివాహం కలదు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాయికల్ లయన్స్ క్లబ్ సభ్యులు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించినారు. ఈ సందర్భంగా డీసీ మ్యాకల రమేష్ మాట్లాడుతూ ఇలాంటి అమ్మానాన్న లేని నిరుపేదలకు రాయికల్ లయన్స్ క్లబ్ తరపున ఎల్లవేళలా సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. సంవత్సరము క్రితం వీరి అమ్మ జుంజూరి సుజాత మరణించారని వార్త తెలుసుకున్న వెంటనే రాయికల్ లయన్స్ క్లబ్ తరుపున బాడీ ఫ్రీజర్, పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీ మ్యాకల రమేష్, అధ్యక్షులు కొమ్ముల ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మోసారాపు శ్రీకాంత్, కోశాధికారి గంట్యాల ప్రవీణ్, లయన్స్ సభ్యులు సామల్ల గోపాల్,ఎలిగేటి అనిల్, ఉషకిరణ్ ,అంజిరెడ్డి,బోలసాని ఆంజనేయులు,ఎద్దండి దివాకర్,వాసం ప్రసాద్, కడకుంట్ల నరేష్ తమ వంతు ఆర్థిక చేయూతను అందించినారు.



## సిపిఎం పార్టీ గడపగడపకు ప్రచారం

చిట్యాల వార్తా మిర్రర్:కష్టజీవులను కంటతడి పెట్టనివ్వం.నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సిపిఎం పార్టీ గడపగడపకు ప్రచారంలో భాగంగా సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వేంకులు ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ సుత్తె కొడవలి నక్షత్రం గుర్తు ఓటు వేయాలని కష్టజీవుల కోసం నిరంతరం పోరాటం చేసే సత్తువ, సత్తా ఉన్న పార్టీ సిపిఎం అని వివరిస్తూ ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు దేశబోయిన స్వరూప-నరసింహ, పార్టీ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను, గ్రామ కార్యదర్శి పంది నరేష్, ఆరూరి శంబయ్య, నెలికంటి నరసింహ, కూరాకుల బాలు,గోలి సాయికిరణ్,ఆరూరి పవన్,ఆది ప్రకాష్, పార్టీ సీనియర్ సభ్యుడు ఆడెపు రమేష్,గడ్డం నర్సిరెడ్డి,ఆరూరి నరసింహ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.



## ప్రచారంలో పాల్గొన్న వేముల విపుల్

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలంలోని గ్రామాలలోవెలిమినేడు కి గడప గడప ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం కుమారుడు వేముల విపుల్ కుమార్ 9వ వార్డు సభ్యులు సన్మాన కార్యక్రమం చేయడం జరిగిందినల్గొండ జిల్లా నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల చిట్యాల మండలం ఆరెగుడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కోసం ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీం లను మహిళలకు,వృద్దులకు,రైతులకు ప్రతి ఒక్కరికీ గ్యారంటీ స్కీం వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ హస్త%శీ% గుర్తుకు ఓటు వేయవల్సిందిగా కోరడం జరిగింది



## నాలుగో వార్డులో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

### మహిళలకు బొట్టు పెట్టి ఓటు అభ్యర్థన

చిట్యాల వార్తా మిర్రర్:నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కొరకు సోమవారం చిట్యాల పట్టణంలోని జమ్మి నగర్, రావులగూడెం, రైల్వే క్వార్టర్స్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి వేముల వీరేశం చెయ్యి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో చిట్యాల మాజీ ఎంపిటిసి సభ్యులు ఎద్దులపురి కృష్ణ, యువజన నాయకులు జిట్టా బిక్షం, మాజీ వార్డు సభ్యులు జంపాల లక్ష్మి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్కే ఫరీద్, రావుల మల్లారెడ్డి రావుల భాస్కర్ రెడ్డి, రావుల రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, రమేష్, ప్రభాస్, వంశీ కర్రె మల్లయ్య, బెల్లం ఇస్తారి తో పాటు నకిరేకల్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రంగమ్మ పాల్గొన్నారు.



## పద్మారావు గౌడ్ చేసిన అభివృద్ధి... సంక్షేమ కార్యక్రమాలే ఆయనను భారీ మెజార్టీతో గెలిపిస్తాయి.....తెలంగాణ పెద్దన్న రాజేష్ గౌడ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 20...ఎన్నికల ప్రచారంలో భాగంగా అడ్డగుట్ట లో సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ళ పద్మారావు గౌడ్ తనయుడు, యువనాయకులు రామేశ్వర్ గౌడ్ అడ్డగుట్ట లో విస్తృత ప్రచారం చేసారు.ప్రజల నుండి మంచి స్పందన ఉందని పజ్జన్న ను భారీమెజారిటీ తో గెలిపిస్తున్నామని ప్రజల మనసులో మాటను వ్యక్తం చేస్తున్నారని రామేశ్వర్ గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ళ పద్మారావు గౌడ్ గెలుపు ఖాయమైందని, భారీమెజారిటీ కోసం ప్రచారం చేస్తున్నామని నగర సంయుక్త కార్యధర్శి గుండవేణి రాజేశ్ గౌడ్ పెద్దన్న తెలిపారు%ొా% ఈ ప్రచారంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అద్యక్షులు ఎ.ఆర్ క్రిష్ణ ,ఎ. ప్రకాశ్,బందెల స్వామి, తాత, గోవిందన్, రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు క్రాంతి కిరణ్ గౌడ్, వేంకటేశ్వర రావు, పరశురాం, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఎఫ్.ఆర్.ఎస్. హాజరులో సాంకేతిక సమస్యలు పరిష్కరించాలి

### డి.ఈ.వో. డాక్టర్ జగన్ మోహన్ రెడ్డికి ఆర్.యు.పి.పి.టి

### జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 20ఎఫ్.ఆర్.ఎస్ లో రిజిష్టర్ కాబడిన విద్యార్థుల హాజరు కొన్ని సందర్భాల్లో కొందరివి రావడంలేదని, హాజరు సక్సేస్ ఫుల్ వచ్చిన వారందరివి రిపోర్ట్స్ చూపించడం లేదని, అటెండెన్స్ తీసుకోవడాని చాలా సమయము పడుతుందని, గ్రూఫ్ అటెండెన్స్ లో సరిగా స్కానింగ్ కావడంలేదు, అయిన వారందరి అటెండెన్స్ రావడంలేదని, ఆఫ్ లైన్ లో తీసుకున్న అటెండెన్స్ ఆన్ లైన్ అప్డేషన్ సరిగా కావడంలేదని, కొన్ని సందర్భాల్లో నెట్వర్క్ సమస్యలుంటున్నాయని మా సంఘ దృష్టి కి వచ్చిన ఎఫ్.ఆర్.ఎస్ లో ఈ సాంకేతిక సమస్యలతో పాటు ఇంకేమైనా సాంకేతిక టెక్నికల్ ప్రాబ్లమ్స్ వుంటె పరిష్కరించాలని జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి ని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు 1927 జగిత్యాల జిల్లా శాఖ పక్షాన కోరుతూ వినతి పత్రం సమర్పించినట్లు జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.



## మిర్యాలగూడ రోడ్ షోకు ఆలస్యంగా వచ్చిన కేటీఆర్ గంటల కొద్ది నిరీక్షించిన జనం

మిర్యాలగూడ, నవంబర్ 20:- ( వార్త మిర్రర్)యుయుయు- బిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షుడు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కెటి.రామారావు మిర్యాలగూడ పట్టణంలో సోమవారం జరిగిన అఖిలపక్ష రోడ్డు షోకు జనం భారీగా తరలి వచ్చారు. పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లై ఓవర్ నుండి మధ్యాహ్నం ఒంటి గంటకు కేటీఆర్ రోడ్ షో ప్రారంభం కావాల్సి ఉండగా సాయంత్రం 4:10 గంటలకు హెలికాప్టర్ లో మిర్యాలగూడ చేరుకుని రోడ్డు షో ప్రారంభించారు. రోడ్డుకు ఇరవైపులా ఉన్న ప్రజలకు అభివాదం చేస్తూ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద క్రేన్ సహాయంతో భారీ పూల దండను వేసే విధంగా ఫోటో దిగారు. రాజీవ్ చౌక్ వద్దకు 4: 45గంటలకు చేరుకుని ప్రసంగించారు. ప్రసంగం ముగియగానే మహారాజ టోపీ పెట్టబోగా కేటిఆర్ వెంటనే ఎమ్మెల్యే భాస్కర్ రావు కు పెట్టారు. జనం ట్రాక్టర్లు, లారీల్లో 12:30 గంటల నుండి మిర్యాలగూడ పట్టణం ఫ్లై ఓవర్ వద్దకు, కొంతమంది సభ జరిగే రాజీవ్ చౌక్ వద్దకు చేరుకున్నారు. రాజీవ్ చౌక్ వద్ద కు రెండు గంటల ప్రాంతంలో భారీగా చేరుకున్న జనం, కేటీఆర్ రాక ఆలస్యం రావడంతో చాలామంది ఇళ్లకు తార లారు. మరి కొంతమంది కుడళ్ళ వద్ద కూర్చున్నారు. పట్టణంలోని పలు వార్డుల ప్రజలు ప్రదర్శనగా ఫ్లై ఓవర్ వద్దకు, రాజీవ్ చౌక్ వద్దకు చేరుకున్నారు. రాకపోకలను పోలీసులు క్రమబద్ధికరించారు. నల్లగొండ నుండీ వచ్చే వాహనాలను ఎన్ఎస్పి కాంపు నుండి, ఖమ్మం, గుంటూరు నుండి వచ్చే వాహనాలు చర్చి నుండి బస్ స్టాండుకు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. డిఎస్పి పి. వెంకటగిరి పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు.



## నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం:బండారి

ఉప్పల్,వార్త మిర్రర్,నవంబర్20:అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రచారంలో వేగం పెంచి, ప్రతిపక్షాల అంచనాలకు సైతం అందకుండా రెండవ దఫా ప్రచారంలో టాప్ స్పీడ్ లో దూసుకుపోతున్న ఉప్పల్ నియోజకవర్గ బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సోమవారం హెచ్ఎంటి నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాలనీలో పాదయాత్ర నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు.ఈ నేథ్యంలో తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు స్పష్టంగా వివరించారు.గతంలో కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ఎలా ఉండేదో,తెలంగాణ సాధించిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో ఎంత అభివృద్ధి జరిగిందో ఒక్కసారి ఆలోచించాలని కోరారు.అభివృద్ధి చేసిన బిఅర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని,కేసీఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.



## కూరగాయల మార్కెట్లో పరమేశ్వర్ రెడ్డి ప్రచారం

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్20:కుషాయిగూడ మార్కెట్ లో ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.మార్కెట్లో కొనుగోళ్లదారులతో పాటు అమ్మకందారుల కష్టాలు,బాధలు తెలుసుకుంటూ ముందుకు సాగారు.అక్కడున్న ఇబ్బందులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కుషాయిగూడ మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా కార్పోరేటర్ స్థాయిలో డెవలప్ చేస్తానని హామీ ఇచ్చారు.సామాన్యుడి స్వరంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఏ కష్టం వచ్చినా నేను అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాఘవరెడ్డి,పెద్ది శ్రీనివాస్,కాసుల పోచయ్య,గడ్డం యాదగిరి,సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## చేసిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

### రాయికల్ మండలంలో గడపగడపకు ప్రచారం చేసిన బిజెపి అభ్యర్థి డా భోగ శ్రావణి

### అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 20 రాయికల్ మండలం రామాజీపేట్, భూపతిపూర్ మరియు మూట పెల్లి, ఒడ్డెర కాలనీ గ్రామంలో గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన జగిత్యాల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా.బోగ శ్రావణి.డబల్ బెడ్ రూమ్ ఇస్తానన్న కెసిఆర్ ఇవ్వలేదు. ఐదు లక్షలు ఇస్తానని ఇప్పుడు మూడు లక్షల మాత్రమే ఇస్తానని మోసం చేస్తున్నారు.నరేంద్ర మోడీ దేశమంతా పేదవారి సొంత ఇంటి కల నిజం చేస్తుంటే.. మోడీ గీడి అంటు మాట్లాడి ఇల్లు కట్టించకుండా మోసం చేస్తున్నారు. తెల్ల రేషన్ కార్డు ఇవ్వడానికి డబ్బులు ఏమి ఖర్చు కావు కదా.. కొత్తగా పెళ్లయి వేరే పడ్డ కుటుంబాలకు రేషన్ కార్డు ఇవ్వాలి కదా. ఆ రేషన్ కార్డు కూడా పేదలకు ఎందుకు ఇవ్వలేదు అని మనం అడగాలా వద్దా? మహిళలకు వడ్డీ పైసలు కూడా ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వాటా ఇస్తుంది. కానీ రాష్ట్రం మాత్రం ఇవ్వడం లేదు.పల్లెటూర్లలో ప్రకృతి వనం పేరుతో చెట్లు పెట్టే పైసలు కూడా కేంద్రమే ఇస్తుంది. మీ ఊర్లో వేసిన సిమెంట్ రోడ్లు, మోరీలు, గ్రామపంచాయతీ భవనాలు, చెట్లు పైసలన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చేవి.చివరికి మనకు వచ్చే బియ్యం కూడా నరేంద్ర మోడీ ఐదు కిలోల చొప్పున రూపాయి ఖర్చు లేకుండా పంపిస్తున్నారు. ఇంకో 5 ఏళ్ళు కూడా పంపిస్తా అని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షుడు అన్నవేని వేణు, ఎంపీటీసీ ఆకుల మహేష్,పట్టణ అధ్యక్షులు చిలువేరి నాగరాజు,బూత్ అధ్యక్షులు ఏనుగంటి నాగరాజు,ఇద్దాం గంగారెడ్డి, మండల ఉపాధ్యక్షులు కొల శంకర్, ఆనంద్ గౌడ్,ర్రే ఎమ్ ,భూమేష్, రాజు ,నందుతిరుపతి, లక్ష్మి పతి,రమేష్, లక్ష్మణ్ హిందూ సేన యూత్,శివసేన యూత్,ఫ్రెండ్స్ యూత్ సభ్యులు వేణు,ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,సింగిల్ విండో చెర్మెన్ ఏనుగు ముత్యం రెడ్డి,కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మి నారాయణ,గ్రామ శాఖ అధ్యక్షుడు సంకోజి శేఖర్,గ్రామ నాయకులు ఇలాటి రమేష్,నెతుల లక్ష్మి నారాయణ రెడ్డి,మహేష్,వెంకటేష్,జెలెందర్,వార్డ్ మెంబర్స్ సునీత,లావణ్య,లావణ్య, నాయకులు కార్యకర్తలు నాయకులు యువకులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు...



## బిఆర్ఎస్ నాయకుడు పబ్బాల నరేష్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెసు పార్టీలో చేరిక

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 20 :యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో అనునిత్యం పార్టీ కోసం పని చేస్తున్నటువంటి పబ్బాల నరేష్ సోమవారం రోజు బీర్ల ఐలన్న సేవలకు ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలో తన వర్గంతో జాయినింగ్ కావడం జరిగింది. లఆలేరు లికాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గారిని భారీ మెజార్టీతో గెలిపించడంలో నా వంతు కృషి చేస్తానని పబ్బాల నరేష్ మాట్లాడారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## బొమ్మలరామరం మండలంలో బీర్ల ఐలయ్య ప్రచారం



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 20 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం బొమ్మలరామారం మండలం కాజీపేట,యావాపూర్,జలాల్ పూర్ గ్రామాల్లో కొనసాగుతుంది. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న బొమ్మలరామరం అభివృద్ధి కాలేదని బీర్ల ఐలయ్య అన్నారు.



## కాంగ్రెస్ అధికారంలో రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు పాత ఒపిసి విధానం అమలు బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 20 : భువనగిరి పట్టణ 23వ వార్డు బ్రాహ్మణవాడ రెడ్డివాడ లో ఉన్నటువంటి సుమారు 20 మంది రిటైర్డ్ ఉద్యోగస్తులను భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేయి గుర్తుకు ఓటు వేయాలని స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించగా ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని రిటైర్డ్ ఉద్యోగస్తుల ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని కలసి మాట్లాడుతూ....విశ్రాంత ఉద్యోగస్తులు కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ఇవ్వాలని, కాంగ్రెస్ గనుక అధికారంలోకి వస్తే ప్రస్తుత సీపీస్ విధానాన్ని రద్దు చేసి పాత ఓపీఎస్ విధానాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టమని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగులకు రావలసిన జీతాలు కూడా సరైన తేదీకి ఇవ్వలేని పరిస్థితి నెలకొంది, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగుల సమస్యలను వెంటనే తీర్చుటకు ముందుంట్టుందని అన్నారు.బకాయిలను చెల్లింపు సమస్యలను కూడా దృష్టి పెడతారని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగులో ఉన్న 3 డిఎలు బకాయిలను తక్షణం అమలుపరుస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 6 నెలల్లో కొత్త పిఆర్సీని అమల్లోకి వచ్చేటట్లు చూస్తామని, ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదిలీలను ట్రాన్స్ఫర్ క్యాలెండర్ ద్వార అమలు పరుస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజు, బర్రె నరేందర్, దాసరి మధు, గోపెబాబు, నువ్వుల రాజు, భూషపాక మల్లేష్, పోకల నాగరాజు, బర్రె క్రాంతి తదితరులు పాల్గొనడం జరిగింది.



## యాదగిరిగుట్టలో రోడ్ షోలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 20 : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో సోమవారం రోజు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్డు షోలో పాల్గొన్న అశేష జనవాహిని. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి, డిఎల్డీఎ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, రాష్ట్ర స్థాయి నాయకులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, ప్రతికంఠం హేమలత రాజు,జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, ఆయామండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ వివిధ శ్రేణులు, కార్యకర్తలు,భారీ జనసందోహం పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వలిగొండ రోడ్ షోలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎలిమినేటీ సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 20 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ టౌన్ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పరిశ్రమలు, సమాచార సాంకేతిక(ఐటీ) శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు , జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , శాసనసభ సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి , తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి , రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి , మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏఐవైఎఫ్ కరపత్రం ఆవిష్కరించిన సిపిఐ పార్టీ బలపరిచిన భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ

### అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీద ఆవిష్కరణ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 20 : కరపత్రం ఆవిష్కరించి అనంతరం కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ పార్టీ సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర దేశ రాజకీయాలు ఏ విధంగా ఉన్నాయో బిజెపి బీఆర్ఎస్ ని ఎందుకు ఓడించాలో ఈ కరపత్రంలో చాలా సారాంశం ఉందని అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐవైఎఫ్ నాయకులు సుద్దాల సాయికుమార్, మేడి దేవేందర్, సలిగంజి కృష్ణ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్,ఎండి ఇమ్రాన్, సిపిఐ నాయకులు,ఎలగందుల అంజయ్య, శ్యామల శోభన్ బాబు, తాల్క యాదగిరి, గాజుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు , తదితరులు కరపత్రం ఆవిష్కరణలో పాల్గొన్నారు.



## కీసరలో గడపగడపకు బిఆర్ఎస్ ప్రచారం

కీసర,వార్త మిర్రర్,నవంబర్20:కెసిఆర్ పాలన పేదల పక్షమని,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు అన్నారు.సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బిఆర్ఎస్ను గెలిపించాలన్నారు.తెలంగాణకు దశాదిశా బిఆర్ఎస్ అని ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.సోమవారం కీసర 186 బూత్ లో గడప గడపకు బిఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్ గుప్త,సింగిల్ విండో వైస్ చైర్మన్ పన్నాల బుచ్చి రెడ్డి,నాయకులు పుట్ట శ్రీనివాస్ గౌడ్,రాగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లో భారీ చేరికలు

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఇబ్రహీంపట్నం నియోజవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బిఆర్ఎస్ నాయకులు దండం రామ్ రెడ్డి ఆధ్వర్యంలో 2000 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళ నాయకురాళ్ళు, కార్యకర్తలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయిపోయిందని, పార్టీ కి వెన్నుపోటు పొడిచిన వ్యక్తికి టిక్కెట్ ఇవ్వడం వల్ల కార్యకర్తలలో అసంతృప్తి పెరిగిందని, కాంగ్రెస్ పార్టీ మీద కార్యకర్తలకు నమ్మకం పోయిందని అన్నారు. అందుకే 2000 మందికి పైగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వారి అంతటా వారే స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు అని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి నాయకులు, కార్యకర్తలు ఓటును అభ్యర్థించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, దండెం రామ్ రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

### రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ గూడూరు సర్పంచ్ గడ్డం బాల్రెడ్డి బీబీనగర్ మాజీ ఎంపీపీ ఇసరపు అచ్చయ్య గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా నరాల నిర్మల వెంకటస్వామి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని కెసిఆర్ ప్రభుత్వం హామీలే తప్ప అమలు చేయడం లేదని భువనగిరి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని అవి నెరవేర్చడంలో బిఆర్ఎస్ పార్టీ విఫలమైందని" మన ఊరు" మనబడి" కార్యక్రమంలో కోట్లకు కోట్లు వ్యాపార ప్రకటనలకు ఖర్చుపెట్టి ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కాలేదని మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే "కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని గెలిపించుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్ చీమల కొండూరు సర్పంచ్ జిలుగు సతీష్ పవన్ వాడేగుడం మాజీ సర్పంచ్ రాసాల నరసింహా యాదవ్ ఫకీర్ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బిజెపి అధికారంలోకి వస్తే ఉచిత విద్య ఉచిత వైద్యం

### బీద దళితులను గుర్తించని అహంకారి కేసీఆర్
### 35 సంవత్సరాలుగా బిజెపి పార్టీ జెండా మోస్తున్న తల్లోజు ఆచారిని భారీ మెజార్టీతో గెలిపించాలి
### బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ చైర్మన్ ఈటేల రాజేందర్
### ఎలక్షన్ సమయంలో సాధ్యం కానీ హామీలు ఇస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం
### పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలిపోయాయి
### గ్యారంటీ లేని కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ లతో ప్రజలను మోసం చేస్తోంది
### బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 20బిజెపి అధికారంలోకి వస్తే ఉచిత విద్య ఉచిత వైద్య%శీ% రైతులకు గిట్టుబాటు ధర 3100 సంవత్సరానికి 4 సిలిండర్లు ఉచితంగా ఇస్తామని బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం వెల్దండ మండలంలో బిజెపి విజయసంకల్ప సభకు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథి గా హాజరయ్యాడు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ. బీద దళితులను గుర్తించని అహంకారి కేసీఆర్ అని అన్నారు. ఎలక్షన్ సమయంలో సాధ్యం కానీ హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. పది సంవత్సరాలు ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలిపోయాయని బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా 400 కే సిలిండర్లు ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. దొరల పాలన మనకొద్దు అని ప్రజలకు గుర్తు చేశారు. బిజెపి కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. బిజెపి కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారిమాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసుకపోయారన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన జైపాల్ యాదవ్ కల్వకుర్తి నియోజకవర్గం నికి చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ హామీలు తప్ప ఆచరణకు నోచుకోలేదన్నారు. గత ఆరు నెలల్లో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జీవో కాపీల పేర్లతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దన్నుకోవాలని ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజలు టిఆర్ఎస్ పార్టీని ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ ని నమ్మరని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి మొన్నటివరకు బిఆర్ఎస్ పార్టీలో ఉండి ఒక ఎమ్మెల్యే సీటు రాలేదని పార్టీ మారారన్నారు. అలాంటి నాయకులకు నియోజకవర్గ ప్రజలు విశ్వసించరాన్ని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీగా ఉండి కల్వకుర్తి నియోజకవర్గాన్ని ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి గాని దేశానికి గాని చేసింది ఏమీ లేదని ఆయన గుర్తు చేశారు. గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను చూపుతూ ప్రజలను మోసం చేయాలని చూస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్ర ప్రజలు దేశవ్యాప్తంగా ప్రజలు విశ్వసించారని ఆయన తెలిపారు. 35 సంవత్సరాలుగా బిజెపి పార్టీ జెండాను భుజాలపై మోస్తూ కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఐదు సార్లు పోటీ చేసి గెలుపు అంచులు దాకా ఆదరించిన కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మరో మారు కల్వకుర్తి నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను ఈ ఒక్కసారి ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి ప్రజలను కోరారు. మాజీ జెడ్పీటిసి బిజెపి రాష్ట్ర నాయకులు కండే హరిప్రసాద్. మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్. వైస్ చైర్మన్ దుర్గయ్య. కౌన్సిలర్లు. గోరేటి జ్యోతి నరసింహ. దివ్య శ్రీకాంత్ సింగ్. బైకాని యాదమ్మ శ్రీశైలం యాదవ్. చెక్కల లక్ష్మణ్. చేట్టిమల్ల చెన్నకేశవులు. సుందురి శేఖర్. దుడ్డు కృష్ణ యాదవ్. తల్లోజు విజయ్ కృష్ణ చారి. చుక్క మేటి లక్ష్మారెడ్డి చింతలపల్లి. కేకే శ్రీను. జజ్జల్ల గిరి. జెనిగల గిరి యాదవ్. నక్కెరకంటి శ్రీనివాస్. చిందం కృష్ణయ్య. మండల బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## రోడ్ షో సక్సెస్‌తో గులాబీ శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 20 : ఉవ్వెత్తున ఎగసిన అభిమానంతో గులాబీ సైన్యం ప్రవాహంలా.. తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో యాదగిరిగుట్టలో..బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం నిర్వహించిన రోడ్ షో ప్రాంతం కిక్కిరిసిపోయిందని అన్నారు. ఈ జనసందోహం చూస్తుంటే విజయోత్సవ సభలాగా ఉంది అని ఆత్మకూరు(ఎం) రాష్ట్ర స్థాయి నాయకులు మాజీ జడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, మాజీ ఎంపీపీ ప్రతికంఠం హేమలత రాజులు అన్నారు. ఈ రోడ్ షో కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)మండలంలోని గ్రామాల్లో నుంచి భారీగా జనాలను తరలించిన నాయకులు.





## ఎమ్మెల్యే పైళ్ళకు మద్దతుగా వలిగొండలో కేటీఆర్ రోడ్ షో

### పైళ్ళకు మద్దతుగా ఐటీ మంత్రి మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 20యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళశేఖర్ రెడ్డికి మద్దతుగా పరిశ్రమలు సమాచార సాంకేతిక ఐటీ శాఖ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ మంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు,వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడక ముందు ఇక్కడి రైతుల పరిస్థితి ఘోరంగా ఉండేదని,కరెంటు సరిగా రాక రాత్రనకా పగలనకా బోరు బావుల దగ్గర పడిగాపులు కాసేవారని,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక కొనేవారు లేక చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు,తెలంగాణ ఏర్పడ్డాక కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేశారని ముఖ్యంగా రైతుల కోసం రైతుబంధు రైతు బీమా వరికి మద్దతు ధర 24 గంటల కరెంటు,వయోవృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పింఛన్లు,మరెన్నో పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు,భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళశేఖర్ రెడ్డిని మీరందరూ మరొకసారి ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు, నవంబర్ 30 ఎన్నికల తదుపరి అంటే డిసెంబర్ 3 తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక,సరికొత్త సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టబోతున్నారని, విద్య వైద్యం నిరుద్యోగ కల్పన మౌలిక సదుపాయాలు కల్పన తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలందరికీ సమన్యాయం జరిగేలా చేస్తారని వారన్నారు, అందుకే మీరందరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డిని గెలిపించాలని వారన్నారు,మంత్రి కేటీఆర్ రాకతో గులాబీ మయమైన వలిగొండ పట్టణంలోని రోడ్లు రహదారులు,ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,ఎమ్మెల్యే పైళ్ళశేఖర్ రెడ్డి, తెలంగాణ ఆయిల్ పేట్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి,రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ళరాజా వర్ధన్ రెడ్డి, ఎంపీటీసీలు సర్పంచులు,జిల్లా మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



బిజెపి ఇంటింటి ప్రచారం

## చౌల్లరామారారం గ్రామ శాఖ అధ్యక్షులు అవిరింఢ్ల లింగమల్లు యాదవ్

అడ్డగూడూరు నవంబర్ 20 వార్త మిర్రర్ న్యూస్అడ్డగూడూరు మండల పరిధిలోని చౌల్లా రమారం గ్రామంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు అవీరింఢ్ల లింగమల్లు యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య ని గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది..



## హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న బొమ్మలరామారం మండలాన్ని అభివృద్ధి చేయలేకపోయారు

### "కాంగ్రెసు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 20 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం బొమ్మలరామారం మండలం కాజీపేట,యావాపూర్,జలాల్ పూర్,తూముకుంటా,బండికడా పల్లి,రామలింగంపల్లి,రంగపురం,ప్యారారం,గజ్జరాళ్ల తాండ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. రామలింగంపల్లి గ్రామంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ముఖ్యఅతిథిలుగా ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ సమావేశంలో బొమ్మాలరామరం మండలం లోని పెద్ద పర్వతపురం గ్రామ సర్పంచ్ రెడ్డబోయిన లక్ష్మీనర్సయ్య వార్డు సభ్యురాలు యమునా,జలాల్ పూర్ మాజీ సర్పంచ్ ఎల్లయ్య, సీనియర్ లీడర్ కుర్మా బిరప్ప కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ,హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న బొమ్మాలరామరం అభివృద్ధి కాలేదని బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని రోడ్లు నాణ్యతగా వేస్తామని అన్నారు.గ్రామాల్లో ఉన్న పాటశాలలను అభివృద్ధి చేసి ఉన్నత విద్యను అందిస్తామని తెలిపారు.మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ కేసిఆర్ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని తెలిపారు.



## బిజెపితోనే ప్రజలకు మేలు చెన్నూరు అభ్యర్థి దుర్గం అశోక్

మందమర్రి, నవంబర్ 20,వార్త మిర్రర్:-భారతీయ జనతా పార్టీ(బిజెపి) కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి, గెలిపిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని బిజెపి చెన్నూరు అభ్యర్థి దుర్గం అశోక్ తెలిపారు. ఎన్నిక ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని వెంకటాపూర్ గుడిపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలో ఎవరికి ఓటు వేసిన పేద ప్రజలకు అందుబాటులో ఉండారని ఆరోపించారు. ఇన్ని రోజులు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే బాల్క సుమన్ తోని ఉన్నవారే మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారని, పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ అదే నాయకుల పెత్తనం ఉంటుందన్నారు.కాంగ్రెస్,బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేస్తే కొంత మంది లీడర్లు మాత్రమే బతుకుతారని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కొరకు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.అదేవిధంగా పట్టణంలోని పలు వార్డులలో బిజెపి శ్రేణులు బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ తోనే అభివృద్ధి ఎంపీ వెంకటేష్ నేత

మందమర్రి, నవంబర్ 20,వార్త మిర్రర్:-రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలందరూ ఆదరించి,బిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని,బిఆర్ఎస్ తోనే రాష్ట్రంలో,నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమని పెద్దపల్లి ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేత తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ శ్రేణులు పట్టణంలోని అన్ని వార్డులలో సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించగా, పట్టణంలోని 19వ వార్డులో నిర్వహించిన ప్రచారానికి ఆయన హాజరై,పార్టీ శ్రేణులతో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చెన్నూరు నియోజకవర్గం గత పాలకుల నిర్లక్ష్యానికి గురై ఆదరణ కోల్పోయిందని,ఐదేళ్ల ఎమ్మెల్యే బాల్క సుమన్ పాలనలో వేల కోట్ల నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి యజ్ఞం కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో,నియోజకవర్గంలో అభివృద్ధి యజ్ఞం కొనసాగాలంటే ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి, రాష్ట్రంలో కేసీఆర్ ను నియోజకవర్గంలో బాల్క సుమన్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పోరాటాల ఫలితంగానే సిఎంపిఎఫ్ పాస్ పుస్తకాల విడుదల

మందమర్రి, నవంబర్ 20,వార్త మిర్రర్:-సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటి యు)దశల వారిగా చేసిన ఆందోళనలు,పోరాటాల ఫలితంగా భూపాలపల్లి, రామగుండం 1,2,3, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలోని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న సిఎంపిఎఫ్ పాస్ పుస్తకాలను విడుదల చేయడం జరిగిందని యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్,బి మధు లు తెలిపారు సోమవారం ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, గోదావరిఖని లోని సిఎంపిఎఫ్ కార్యాలయంలో సిఎంపిఎఫ్ కమిషనర్ హరిప చౌరి సోమవారం సిఎంపిఫ్ పాస్ పుస్తకాలు విడుదల చేసినట్లు తెలిపారు. కార్మికుల వేతనాల నుండి రికవరీ అయినా సిఎంపిఎఫ్ డబ్బులకు సంబంధించిన వివరాలు పాస్ పుస్తకాలలో పొందుపర్చి గోదావరిఖని సిఎంపిఎఫ్ కార్యాలయంలో ఉన్నాయని, వాటిని కాంట్రాక్ట్ కార్మికులకు అందించాలని అన్ని ఏరియాల సింగరేణి అధికారులకు కమిషనర్ ఆదేశించినట్లు తెలిపారు. సందర్భంగా సిఎంపిఎఫ్ కమీషనర్ కు, గోదావరిఖని కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సింగరేణి అధికారులు వెంటనే పాస్ పుస్తకాలను తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులు అందించాలని కోరారు.సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ మెంబర్, సిఐటియు నాయకుడు డిడి రామానందం ధన్బాద్ లోని సిఎంపిఎఫ్ కమిషనర్, గోదావరిఖని సిఎంపిఎఫ్ అధికారులతో చర్చించి, సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని వివరించారు.కార్మికులందరూ సిఐటియు పోరాటాలను గమనించి,సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాటాలా వైపు రావాలని పిలుపునిచ్చారు.



## కాంగ్రెస్ పాలనలో ప్రజా సమస్యలు పరిష్కారం

### మంచిర్యాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు

### చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి సతీమణి సరో

జమందమర్రి,నవంబర్ 20,వార్త మిర్రర్:-చెన్నూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి గెలిస్తే మీ బాధలన్నీ తీరుతాయని వివేక్ వెంకట్ స్వామి సతీమణి గడ్డం సరోజ స్థానికులను ఓదార్చారు. సోమవారం పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలోని 20వ వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ప్రజలను కలిసి వారి బాధలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మహిళలు వారి బాధలు ఆమెకు చెప్పుకుంటూ కంటతడి పెట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో త్వరలో ఏర్పడబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే నాని ఇక పేదల కష్టాలు అన్ని తీరుతాయని సూచించారు. ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ప్రతి పేదవాని కష్టం తీరుతుందని అన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే అయినా బాల్క సుమన్ చేసిన అభివృద్ధి ఏమీ లేదని మండిపడ్డారు. కేవలం ఒక రెండు జతల బట్టలతో వచ్చిన సుమన్ ఈరోజు వేలకోట్ల ఆస్తులు సంపాదించుకున్నాడని పేర్కొన్నారు.అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ బొగ్గును రవాణా చేస్తూ ఈ ప్రాంతంలోని వనరులను ధ్వంసం చేస్తూ వేలాది కోట్లు సంపాదిస్తున్నాడని పేర్కొన్నారు. అభివృద్ధి అంటే వీధుల్లో లైట్లు పెట్టడం కాదని ప్రజల జీవితాల్లో మార్పు రావాలని అప్పుడే నిజమైన అభివృద్ధి అని ఆమె సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ హామీలను తక్షణమే అమలు చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే హామీలు అన్ని అందుతాయని ఏలాంటి సందేహం లేదని సూచించారు. రాష్ట్రంలో కేసీఆర్, చెన్నూరులో సుమన్ వీరిద్దరూ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి వివేక్ వెంకటస్వామిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు,సోత్తుకు సుదర్శన్, నోముల ఉపేందర్ గౌడ్,కదారి వీరస్వామి,సొత్తుకు రాజయ్య,బుర్ర రాజు గౌడ్,పోచంపల్లి లక్ష్మి, చంద్రకళ,రమాదేవి,సోతుకు ఉదయ్,ఆకుదారి శ్రీనివాస్, సూపర్ శ్రీనివాస్,బెల్లి నరసింహ,సాయి,సుంకరి ప్రకాష్ రావు,రావుల శ్రీనివాస్ కళ్యా డపు రాకేష్,వెల్ది సాయి కృష్ణ,కళ్యాడపు కళ్యాణ్, సొప్పరి రాజకుమార్,స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మాపురం గ్రామంలో బ్యాలెట్ నమునాను అవగాహన కల్పిస్తూ బీర్ల ఐలయ్య చేయ్యి గుర్తుకు ఓటేయమని ఇంటింటికి ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 20 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో సోమవారం రోజు కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలోఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి "బడుగుబలహీన వర్గాల ఆశజ్యోతి బీర్ల ఐలన్న గెలుపు కోసం" మొదటి నెంబర్ లో ఓటు వేసి గెలిపించగలరని వివరిస్తూ...ఇంటింటి ప్రచారం..చేస్తున్న కాంగ్రెసు పార్టీ గ్రామ కమిటీ మరియు అనుబంధ కమిటీ సభ్యులు

# కెసిఆర్ అహంకారానికి హద్దులు లేకుండా పోతుంది

### ఇందిరాగాంధీని కెసిఆర్ విమర్శించడంపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

### కెసిఆర్ రాజకీయ ఓనమాలు ఇందిరాగాంధీ కాంగ్రెస్ లోనే నేర్చుకున్నారు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 20సంక్షేమానికి బాటలు వేసిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ..విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.ఇందిరా గాంధీ జయంతి రోజున ఇందిరా ఇందిరమ్మ రాజ్యమా తోకమట్టానా.. అని కెసిఆర్ విమర్శించడాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు..కెసిఆర్ విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని కెసిఆర్ ది నాలికనా.. ఇంకేమన్నానా.. అని తీవ్రంగా ధ్వజమెత్తారు ..ఇందిరమ్మ పాలనలో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నప్పటికీ.. నిరుపేదలు దళితులు గ్రామానికి దగ్గరగా ఉండేలా ప్రైవేటు భూముల సేకరించి ఇల్ల నిర్మాణం చేపట్టిన ఘనత ఇందిరా గాంధీది.నిరుపేదలకు భూమిపై హక్కులు కల్పించాలని ఆస్తిపై హక్కులు కల్పించాలని భూమి పంపిణీ చేసిన ఘనత ఇందిరా గాంధీది.భూ సంస్కరణలు చేపట్టి మిగులు భూములను నిరుపేదలకు పంపిణీ చేశారు.భారత ఆహార సంస్థను బలోపేతం చేసి రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు నిరుపేదలకు ఆహార భద్రత కల్పించారు.గరీబి హటావో నినాదం ఇచ్చి నిరుపేదలకు పనికి ఆహార పథకం ప్రవేశపెట్టి ఆత్మస్థైర్యం కల్పించారు..దేశ సమగ్రత కోసం ఐక్యత కోసం ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తి ఇందిరాగాంధీ.తన ప్రాణానికి హాని ఉందని తెలిసినా లౌకికవాదానికి కట్టుబడి ఉక్కు మహిళగా ప్రపంచం ఇందిరాగాంధీని కీర్తించింది..ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజలకు ఆత్మస్థైర్యం..సంక్షేమ పథకాలకు బాటలు పడతాయన్నారు.ఎస్సారెస్పీ ప్రాజెక్టును ఇందిరాగాంధీ చొరవ తీసుకొని పూర్తి చేయించడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సస్యశ్యామలమవుతోంది.కెసిఆర్ పదేళ్ల పాలనలో తట్టెడు మట్టి కూడా తీయలేదు..తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదంటే అతిశయోక్తి కాదు..కెసిఆర్ విచక్షణ కోల్పోయి ఇందిరా గాంధీ పై విమర్శలు చేయడమైన రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు..ఉచిత విద్యుత్తు ఎప్పుడు అమల్లోకి వచ్చిందో తెలుసా.. 2003లో కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చి 2004లో అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ఆర్ తన మొదటి సంతకాన్ని ఉచిత విద్యుత్ ఫైల్ పై చేశారని గుర్తు చేశారు..పంటలు తడి ఆరిపోకుండా విద్యుత్ సరఫరా చేసామని పరిశ్రమలకు కూతబెట్టి వ్యవసాయ రంగాన్ని కాపాడామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్తును ప్రవేశపెడితే కెసిఆర్ కేవలం వారసత్వంగా మాత్రమే కొనసాగిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రాంత రైతులు విద్యుత్ పై అధికంగా ఆధారపడ్డారని ఏపీ పునర్విభజన చట్టంలో తెలంగాణ ప్రాంతానికి కేంద్ర ప్రభుత్వం నిధులతో ఎన్టిపిసి ద్వారా నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదనకు కాంగ్రెస్ అవకాశం కల్పించింది.కెసిఆర్ విద్యుత్ కొనుగోలు చేసి ఇస్తున్నారు.. ఉత్పాదన చేయడం లేదన్నారు.కెసిఆర్ నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని వినియోగించుకోలేక..రాష్ట్ర ప్రజలపై యాదాద్రి ప్రాజెక్టు చేపట్టి నలభై వేల కోట్ల ఆర్థిక భారం వేశారు.కసిఆర్ ఏపీ పునర్విభజన చట్టాన్ని ఒకసారి చదువుకోవాలని సూచించారు.ఎన్ టి పి సి ద్వారా నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదనపై దృష్టి సారించకుండా కమిషన్ల కక్కుర్తి తో యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రారంభించారని దుయ్యబట్టారు.2020 వరకు మోడీ చేసే ప్రతి పనికి మద్దతు తెలిపిన కేసీఆర్ ఎన్ టి పి సి 4వేల విద్యుత్ ఉత్పాదన పూర్తిస్థాయిలో ఎందుకు చేపట్ట లేకపోయారన్నారు.ఎన్టిపిసి ద్వారా 4 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన పూర్తి అయితే యాదాద్రి ప్లాంట్ అవసరం వచ్చేది కాదని గుర్తు చేశారు..కెసిఆర్ ను నేను రాజకీయంగా విభేదిస్తా కానీ వ్యక్తిగతంగా నూరేళ్లు బతకాలని కోరుకుంటాను.డాక్టర్ సంజయ్ కుమార్ విచక్షణ కోల్పోయి ఇంకెన్నాళ్లు బతుకుతావు అంటూ వ్యాఖ్యలు చేయడాన్ని జీవన్ రెడ్డి తప్పుపట్టారు.కాంగ్రెస్ వాళ్లే మార్ఫింగ్ చేశారంటూ రివర్స్ గేర్ లో వస్తున్నారన్నారు.మీరు మాట్లాడిన వీడియోలను ప్రజల ముందు పెడితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని సూచించారు.రేవంత్ రెడ్డి ఎకరానికి మూడు గంటలు కరెంటు ఇస్తే సరిపోతుంది అన్నారని ఆ వ్యాఖ్యలను వక్రీకరించారని అన్నారు. వ్యాఖ్యలు వక్రీకరించిన వారి పై కేసులు పెట్టాలన్నారు.కెసిఆర్ ఎప్పుడైనా సంక్షేమ పథకాల గురించి మాట్లాడతారని ఎప్పుడైనా ఉద్యమ ఆకాంక్షల గురించి మాట్లాడారా అని ప్రశ్నించారు.. తెలంగాణ కోసం ఉద్యమించింది నీళ్లు నిధులు నియామకాల కోసం అని గుర్తు చేశారు.పది సంవత్సరాల్లో రాష్ట్ర విభజనతో తెలంగాణకి వచ్చిన ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేకపోవడం కేసీఆర్ అసమర్థత నిదర్శనం అన్నారు.ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగులు నిరాశ నిస్పృహాలతో ఉన్నారు. ఎన్నికలు వచ్చాయని కేటీఆర్ టీఎస్పీఎస్సీని సమీక్షిస్తామని మాట్లాడుతుండడం హాస్యాస్పదమన్నారు..ఇన్నాళ్లు ఏం చేశారు..ఎవరైనా అడ్డుపడ్డారా ఎందుకు సమీక్షించలేకపోయారని నిలదీశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత టీఎస్పీఎస్సీ కమిటీ రద్దుచేసి నూతన కమిటీ నియమిస్తామన్నారు.ఇందిరా గాంధీ జయంతి రోజున ఇందిరాగాంధీని కెసిఆర్ విమర్శించడం తనని క్షోభకు గురి చేసిందని కేసీఆర్ మాటల్లో దొర కనబడుతుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## రాబోయే టిఆర్ఎస్ ప్రభుత్వం లో మిర్యాలగూడను జిల్లాగా ప్రకటిస్తాం కేటీఆర్

ఝ మిర్యాలగూడ, నవంబర్ :- 20 (వార్త మిర్రర్ ) రాష్ట్ర శాసనసభకు జరుగు ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ విజయ శంఖారావం పూరించి, ఏర్పడే బి ఆర్ఎస్ ప్రభుత్వ నూతన జిల్లాల ఏర్పాట్ లో ప్రథమంగా మిర్యాలగూడను జిల్లాగా ప్రకటిస్తామని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మిర్యాలగూడ రోడ్ షోలో మిర్యాలగూడ నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలు కడుపులో పెట్టుకుని చూసుకునే భాస్కర్ రావు కు ఎటువంటి స్వార్థం లేని వ్యక్తి అని అన్నారు. ఎప్పుడు నియోజకవర్గ అభివృద్ధి గురించి తపించేవాడని అన్నారు. ఈ రోడ్ షోకు వచ్చిన జనాలను చూస్తుంటే నల్లమోతు భాస్కరరావు విజయము తథ్యమని అన్నారు.2014 ముందు మిర్యాలగూడ పట్టణం ఎలా ఉండేది , ఇప్పుడు ఎలా అభివృద్ధి చెందిందో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. ఒక్కసారి ప్లీజ్ అనే కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు ఛాన్స్ ఇచ్చిన ఎప్పుడు సక్రమంగా కరెంటును ఇవ్వలేని అసమర్థులని అన్నారు. నేడు 24 గంటల నిరంతర కరెంటును ఇచ్చే ప్రభుత్వం బి ఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. హస్తం పార్టీకి ఓటు వేస్తే అది బస్మాస్వర హస్తానికి వేసినట్లే అని అన్నారు. ఓటు వేసేటప్పుడు ఎటువంటి గందరగోళం , గడిబిడి చెందక ప్రజలు ఓటు వేయాలని అన్నారు. ఒక కాంగ్రెస్ పార్టీ నాయకుడు మూడు గంటల కరెంటు అని, కరెంటు రావట్లేదని విమర్శలు చేస్తున్నవారు తమ సొంత ఖర్చులతో ఏసీ బస్సులను ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ నాయకులు ఉత్తంకుమార్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, జానారెడ్డి మిర్యాలగూడ నియోజకవర్గంలో కరెంటు వస్తుందా ,రావట్లేదా చూసుకోవచ్చని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వస్తే మళ్లీ రాష్ట్రంలో మత కలహాలు రావడం ఖాయమని అన్నారు. గతంలో హైదరాబాదులో మత కలహాలు సృష్టించింది కాంగ్రెస్ పార్టీ కాదా అని అన్నారు. త్వరలో ఆడపడుచుల కోసం యువ కళ్యాణ లక్ష్మి, సౌభాగ్య లక్ష్మి పథకాలను ప్రవేశపెట్టి ఆడపడుచులను ఆదుకుంటామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారితోపాటు, కొత్త తెల్ల రేషన్ కార్డులను ఇచ్చి వారందరికీ సన్న బియ్యం అందజేస్తామని, తెల్ల రేషన్ కార్డుదారులకు ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమంకై కృషి చేసే పార్టీ అని అన్నారు. ఈ రోడ్ షోలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, టిఆర్ఎస్ నాయకులు అమరేందర్ రెడ్డి, రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షులు చింతా రెడ్డి శ్రీనివాసరెడ్డి, నల్లమోతు సిద్ధార్థ ఇతర పాల్గొన్నారు.



## గంభీర్పూర్ లో 77 బూత్ లో ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించిన బి ఆర్ యస్ శ్రేణులు

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 19జగిత్యాల జిల్లాకథలాపూర్ మండలం గంభీర్పూర్ గ్రామంలో బి ఆర్ యస్ కార్యకర్తలు ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు.వేములవాడ నియోజకవర్గం బి ఆర్ యస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహా రావు ను కారు గుర్తుపైన ఓటు వేసి ఎమ్మెల్యే గా భారీ మెజారితో గెలిపించాలని ప్రజలను కోరారు.అలాగే ప్రభుత్వం నూతంగా ప్రవేశపెట్టిన కెసిఆర్ బీమా-ప్రతి ఇంటికి ధీమా పథకమును, ప్రతి రేషన్ కార్డుదారుడు పొందే సన్న బియ్యం గురించి, ప్రతి ఇంట్లో మహిళలు పొందే గ్యాస్ కష్టాలకోసం 400 లకు ఇచ్చే సిలిండర్ గురించి,రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతు బందు పథకం గురించి ప్రజలకు కార్యకర్తలు వివరించారు.అలాగే మున్నూరుకాపు సంఘ సభ్యుల సమావేశంలో బి ఆర్ యస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వారికీ వివరించారు. ఇందుకై వారు సానుకూలంగా స్పందించరని తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పోతు సిందూజ-రాజశేజర్, ఎంపీపీ జవ్వాజి రేవతి-గణేష్,ఉపసర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ దాసరి గంగాధర్, వైస్ చైర్మన్ శీలం మోహన్ రెడ్డి,ఎన్నమనేని సాగర్ రావు, కాల్వ సత్యనారాయణ, , రాచర్ల కృష్ణ హరి, తొర్తి దేవేందర్, పబ్బ శ్రీధర్,మచ్చ అమరేందర్,దయ్య సాగర్,పీర్లవంచ రవీందర్,బొల్లుమల్ల గంగాధర్, రంగు తిరుపతి,మదనపల్లి సత్తయ్య,జవ్వాజి లింగం తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో నమ్మొద్దు

### కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రాష్టాన్నే అమ్ముకుంటారు

### మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు వార్త మిర్రర్ నవంబర్ 20 : సోమవారం నాడు కందుకూరు మండలంలోని సరస్వతి గూడ, లేమూరు, తిమ్మాపూర్.జబ్బార్ గూడ బేగంపేట్,అగర్మియాగూడ రాచులూరు,బైరాగిగూడ, కొత్తూరు గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని దుయ్యబట్టారు. నిత్యావసర సరుకులు విపరీతంగా పెంచిన బిజెపి పార్టీ ఏ మొహం పెట్టుకుని నేడు ప్రజల ముందుకు వస్తుందని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ ఇస్తున్న హామీలను ప్రస్తుతం వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని మంత్రి ప్రశ్నించారు. కేవలం అధికారాన్ని పొందాలనే కాంక్షతో అసాధ్యపు హామీలను గుప్పిస్తోందని ఆరోపించారు. బి అర్ ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు, ఇప్పుడు పరిస్థితి ఎలా ఉంది అనేది ప్రజలు ఒకసారి ఆలోచించాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణలో 2000 రూపాయలు పించన్ ఇస్తున్నామని. రాబోయే రోజుల్లో 5 వేల రూపాయల పింఛన్ ఇవ్వబోతున్నామన్నారు . నాడు నీళ్ళ కోసం ఎంతో గోస పడ్డామని పేర్కొన్న మంత్రి, ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉందా అంటూ ప్రశ్నించారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రులు అంటే నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అనే వారని, నేడు పోదాం పద సర్కారు దవాఖాన అంటున్నారన్నారు. మోకాలు చిప్ప ఆపరేషన్లు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేస్తున్నాం అని తెలిపారు. కరోనా వస్తే కడుపులో పెట్టుకొని కాపాడుకున్నామన్నారు. కరోనా సమయంలో నేడు ఓట్ల కోసం వస్తున్న నాయకులు ఏ రోజైనా మీకోసం వచ్చారా అని మంత్రి ప్రజలను ప్రశ్నించారు.రేషన్ షాప్ ల ద్వారా భవిష్యత్తులో సన్నబియ్యం ఇవ్వబోతున్నామని, మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పథకం అమలు చేయబోతున్నామని, మన ప్రభుత్వ రాగానే 400 రూపాయలకే సిలిండర్ ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు. రైతు భీమా లాగా కోటి కుటుంబాలకు 5 లక్షల రూపాయల బీమా అందించబోతున్నామని తెలిపారు.ఓడ దాటే దాకా ఓడ మల్లన్న ఓడ దాటినాక బోడి మల్లన్న అన్నట్టు కాంగ్రెస్ తీరు ఉంటుందని, నమ్మి ఓటు వేస్తే నట్టేట ముంచుతారని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ చెప్పే కాకమ్మ కథలు నమ్మొద్దు అని సూచించారు. కెసిఆర్ గెలిస్తే అందరం బాగు పడతామని తెలిపారు. కాంగ్రెస్ బిజెపి పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిన విధంగానే, ప్రస్తుతా ఎన్నికల్లో ఇస్తున్న హామీలను నూటికి నూరు శాతం అమలు చేస్తామని మంత్రి తెలిపారు.



## వలిగొండ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ లో చేరిక

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 20యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది యువ నాయకుడు బీఆర్ఎస్ పార్టీ వలిగొండ మండల పట్టణ అధ్యక్షులు ఎమ్మే లింగస్వామి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు,వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు,ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరిలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని ఎవరు ఎన్ని ఎత్తులు వేసిన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పని చేయాలని ఆయన అన్నారు,కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మే లింగస్వామి మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీలో చేరిన మాట వాస్తవమేనని కుంభం అనిల్ కుమార్ రెడ్డి,స్థానికుడైనందువలనే తాను అభిమానంతో కాంగ్రెస్ పార్టీలో చేరానని కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం శాయ శక్తుల పని చేస్తానని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య.బోళ్ల శ్రీనివాస్, గరిసేరవి సయ్యద్ భాష నరేష్ రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థి బీసీ ముద్దుబిడ్డ వట్టె జానయ్య యాదవ్ మీద దాడి

అడ్డగూడూరు నవంబర్ 20 వార్త మిర్రర్ న్యూస్బీఎస్పీ సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ ముద్దుబిడ్డ వట్టె జానయ్య యాదవ్ మీద దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ తుంగతుర్తి నియోజకవర్గ అడ్డగూడూరు మండలంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు కిరణ్ మరియు అడ్డగూడూరు మండలం అధ్యక్షులు మందుల నాగరాజు, మోత్కూర్ అధ్యక్షుడు కొంపెల్లి రాజు, చీకటి వెంకన్న బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## పల్లవి మోడల్ స్కూల్లో విజయవంతంగా ముగిసిన డిజిజ్ఞాన్ వేడుక

## ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినుల కోసం కంప్యూటర్ పరిజ్ఞానంలో శిక్షణ చేపట్టిన పల్లవి మోడల్ స్కూల్ యాజమాన్యం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 20.. దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం, బలమైన కోరిక విజయం తప్పక వచ్చి తీరుతుందని పలువురు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థినులు నిరూపించారు. అటువంటి విజయాన్ని చేరుకున్న రోజు ను పురస్కరించుకుని పల్లవి మోడల్ స్కూల్ లో డిజిజ్ఞాన్ కార్యక్రమ%శీ% ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. విజయవంతంగా ముగించిన రోజు ను పురస్కరించుకుని యువ ఆవిష్కర్తలైన మానస రెడ్డి, నఫీసా అంజు వీరి నూతన ఆలోచన ద్వారా గ్రామాలలోని బాలికలకు కంప్యూటర్ ఉపయోగాల గురించి శిక్షణ నిచ్చి జ్ఞానాన్ని కల్పించారు. చుట్టుపక్కన గల గ్రామాలలో గల 10 ప్రభుత్వ పాఠశాలలు, 1 ప్రైవేట్ పాఠశాలను ఎంపిక చేశారు. ఆ పాఠశాలలో చదువుకునే 570 ప్రభుత్వ విద్యార్థులకు మరియు 250 ప్రైవేటు విద్యార్థులకు ఈ అవకాశం కల్పించారు. వారి శిక్షణను పూర్తిచేసుకున్న సందర్భంగా పల్లవి మోడల్ స్కూల్లో డిజిజ్ఞాన్ గ్రాడ్యుయేషన్ రోజును ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ సెక్రటరీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆఫీసర్ జయేష్ రంజన్, వి హబ్ సి.ఇ.ఒ దీప్తి రావు, కోర్డినేటర్ తాజ్, పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ కొమురయ్య,పల్లవి గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్ అకాడమిక్ డైరెక్టర్ డా. సుధ, పాఠశాల డైరెక్టర్ సుశీల్ కుమార్,పాఠశాల ప్రిన్సిపల్ తనూజ హాజరయ్యారు. ఈ సందర్భంగా సుశీల్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కొత్త ఆవిష్కరణ చేయటానికి వయసుతో నిమిత్తం లేదని ఆలోచన ప్రధానమని తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన బాలికలందరినీ కొత్త ఆలోచనలు చేసేలా ఉత్సాహపరిచారు. అనంతరం ముఖ్య అతిథులు ఐటీ సెక్రటరీ జయేష్ రంజన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సాంకేతిక విజ్ఞానం యొక్క అవగాహన ఎంతో అవసరమన్నారు. పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులైన మానస, నఫీసా తలపెట్టిన పనిని కొనియాడారు. ఏ పాఠశాల కూడా ఇలాంటి అద్భుతమైన కార్యక్రమం చేపట్టలేదని పల్లవి మోడల్ స్కూల్ ను ప్రశంసించారు. అంతేకాక ఈ కార్యక్రమం ఇంతటితో ఆగకూడదని మరింత ఎక్కువ మంది విద్యార్థులకు సాంకేతిక విషయాలపట్ల అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిద్వారా కూడా విద్యార్థులకు అవగాహన కల్పించడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు స్కూలు యాజమాన్యం పాల్గొన్నారు.



## చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావడంతో సికింద్రాబాద్ లో టిడిపి శ్రేణుల సంబరాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 20... టిడిపి అధినేత, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు కు బెయిల్ రావడంతో టిడిపి సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్ తో పాటు టిడిపి శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ న్యాయస్థానాలపై తమకు పూర్తి నమ్మకం ఉందన్నారు. ఇన్ని రోజులు గా అక్రమ కేసుల పై పోరాటం చేశామన్నారు. తప్పుడు కేసులు న్యాయస్థానాల ముందు నిలబడవని జగన్ రెడ్డి ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవు పలికారు. కోర్టును తప్పుదారి పట్టించే ప్రయత్నాన్ని ఏపీ సిఐడి ఇప్పటికైనా మానుకోవాలన్నారు. జగన్ రెడ్డి కళ్ళలో ఆనందం కోసం ఇప్పటికి కూడా సిఐడి బుకాయించడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దీప్తి చిన్నారి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన కందాడి మణిపాల్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఆలేరు నియోజకవర్గం మోటకొండూరు మండలం చందాపల్లి గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి- బాలమణి కూతురు పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ బతుకమ్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందడి మణిపాల్ రెడ్డి ఈ కార్యక్రమం పాల్గొని చిన్నారి దీప్తిని ఆశీర్వదించారు శ్రీనివాస్ రెడ్డి బాలమణి తన కూతురు పుట్టిన రోజుకు ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ బతుకమ్మ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కందాడి మణిపాల్ రెడ్డి రావడం చాలా సంతోషంగా ఉందని ప్రతిక్షణం ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో పోరాడుతూ ప్రతిక్షణం ప్రజల కోసం ఆలోచించే జననేత కందాడి మణిపాల్ రెడ్డి రావడం మాకు చాలా అందంగా ఉందని కుటుంబ సభ్యులు కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు



## దేవరకొండలో దశాబ్దాల వెనుకబాటును తొమ్మిదేళ్లలో రూపు మాపిన ఘనత బిఆర్ఎస్

## పట్టణంలోని 8వ,9వ వార్డుల ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణిశ్యామలరవీంద్రకుమార్

దేవరకొండ నవంబర్ 20 వార్త మిర్రర్ :దేవరకొండలో దశాబ్దాల వెనుకబాటును తొమ్మిదేళ్లలో రూపు మాపిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి రమావత్ శ్యామలరవీంద్రకుమార్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని 8వ,9వ వార్డులలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామలమాట్లాడుతూ.....దేవరకొండలో ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్ కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే వారెంటీ లేని హామీలను ప్రజలు నమ్మొద్దన్నారు. 60 కాంగ్రెస్ పరిపాలనలో తాగునీరు, కరెంట్, మౌలి సదుపాయాలను ఎందుకు కల్పించలేకపోయిందో ప్రజలు ఒకసారి ఆలోచించాలన్నారు.ప్రస్తుతం ఆచరణకు సాధ్యం కాని హామీలతో ఓట్లు దండుకోవాలని చూస్తున్న కాంగ్రెస్కు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోతో ప్రజలకు భరోసా అని తెలిపారు. గత రెండు మేనిఫెస్టోలను నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదే అన్నారు. మూడవసారి ఆశీర్వదిస్తే మేనిఫెస్టోలో చెప్పిన అన్ని సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. 400కే గ్యాస్ సిలిండర్, మిషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా మహిళలకు 3000, రైతు బీమా తరాలు ప్రతి పేదవారికి ఐదు లక్షల కేసీఆర్ బీమా, ఇల్లు లేని ప్రతి పేదవారికి పక్కాఇల్లు నిర్మాణం, ఆసరా పెన్షన్లు 5000 పెంపు, దివ్యాంగులకు 6000, రైతుబంధు 16 వేలు అంటే ఈ పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్న శ్యామల కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో హన్మంత్వెంకటేష్ గౌడ్,నీల రవి కుమార్,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,గందే అమరెస్, పరిపూర్ణ చారి,చేరుపల్లి జయలక్ష్మి,సత్తార్,పాత్లవత్ లక్ష్మణ్, మాడెం రాములు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్ర మోడీ బీసీలకు ప్రాధాన్యత ఇచ్చిన బిజెపికే మద్దతు తెలుపండి.... సికింద్రాబాద్ అభ్యర్థి మేకల సారంగపాణి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 20... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీ ని ముఖ్యమంత్రి చేస్తానని ప్రకటించడంతోపాటు అధిక సంఖ్యలో బీసీలకే టికెట్లు ఇచ్చిన ఘనత బిజెపికి దక్కిందని అందుకోసం బీసీ లందరూ బిజెపికి సపోర్ట్ చేయాలని సికింద్రాబాద్ బిజెపి అభ్యర్థి మేకల సారంగపాణి విజ్ఞప్తి చేశారు. కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవా సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిట్ల నాగేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో యాదగిరి నరసింహస్వామి ప్రసాదాన్ని సారంగపానికి అందజేసి అభినందనలు తెలిపారు. తమ సంపూర్ణ మద్దతు బిజెపికే ఉంటుందని ప్రకటించారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి మాట్లాడుతూ ఇప్పటి వరకు దొరలకు, రెడ్లకు పాలించే అవకాశం ఇచ్చారని ఇప్పుడు బీసీ అయినా నాకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా స్థానిక సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తున్నారని తాను గెలిస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బండారి నారాయణ ముదిరాజ్, శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

## హస్తం వదిలి కారెక్కిన కాంటెస్టడ్ కార్పొరేటర్

వార్త మిర్రర్ నవంబర్ 20 : గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ లోకి ఆహ్వానించిన యువ నేత కార్తీక్ రెడ్డి.మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడకు చెందిన కాంటెస్టడ్ కార్పొరేటర్ ప్యాట నరసింహ్మ కాంగ్రెస్ పార్టీని వదిలి యువనేత కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నరసింహ్మ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అలుపెరుగకుండా పనిచేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డికి అండగా నిలబడటానికి బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించారు.నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతను మళ్ళీ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.యువ నాయకులు కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన సబితమ్మకు మద్దతుగా పార్టీలో చేరిన వారికి స్వాగతం పలికారు.మహేశ్వరం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలు మంత్రి గారికే ఉంటాయని పేర్కొన్నారు. ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు.



## బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసిన కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు ధన్యవాదాలు

## ఆమనగల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

ఆమనగల్లు వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 20బి ఆర్ ఎస్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసిన కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన ఆమనగల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్. ఈ కార్యక్రమంలో తోట కృష్ణ యాదవ్. టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు కొమ్ము ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు



## టిఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేసిన మోత్కూరు మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్

మోత్కూర్ వార్త మిర్రర్ నవంబర్ 20 మోత్కూర్ మండల పనకబండ గ్రామంలో లి: ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ బిఅర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు ఏవిధంగా చేరుతున్నవి అని తెలుసుకొని. లిబిఆర్ఎస్ పార్టీ మేనుఫెస్ట్ గురించి క్షుణ్ణంగా వివరించి నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలపై గడప గడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసిన పనులు తెలియజేస్తూ మూడవ సారి కారు గుర్తుకు ఓటు వేసి కిషోర్ అన్నను మూడవ సారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్ ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి బత్తిని తిరుమలేష్ సింగల్ విండో డైరెక్టర్ కారపోతుల ముత్యాలు మండల యూత్ ప్రధాన కార్యదర్శి బోటిక ధనంజయ్ బిఆర్ఎస్వి మండల కార్యదర్శి పొన్నెబోయిన మచ్చగిరి బత్తిని మహేష్ పైళ్ల బుచ్చయ్య ముక్కామల అంజయ్య పొన్నెబోయిన నరసయ్య నల్లబోగుల సతీష్ పైళ్ల రమేష్ వల్లందాస్ సత్తయ్య బత్తిని ప్రభాకర్ పైళ్ల సతీష్ బత్తిని అంజయ్య లోతుకుంట అజయ్ లోతుకుంట మచ్చగిరి లోతుకుంట అనిల్ లోతుకుంట నరేందర్ వడ్డేపల్లి యాదగిరి బట్టు నవీన్ బత్తిని మురళి లోతుకుంట యాదగిరి ఓర్సు నరేష్ బత్తిని సతీష్ ఏం డి దస్తగిరి బోటిక సురేష్ లోతకుంట లచ్చయ్య వడ్డేపల్లి పరశురాములు గంధమాల కిష్టయ్య మరుపాక శేఖర్ నల్లబోగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు



## దేవరకొండ లో జోరుగా కొనసాగుతున్న బాలునాయక్ ఎన్నికల ప్రచారం

దేవరకొండ నవంబర్ 20 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలునాయక్ తనయుడు నేనావత్ అభిలాష్ నాయక్లిదేవరకొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ గడప గడప హస్తం. బాలునాయక్ గెలుపు-అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రచారం లో బచ్చనబోయిన యాదయ్య, నేతాల యాదయ్య, నేతాల బుచ్చయ్య, వంశీ యాదవ్, అంకూరి ప్రసాద్, అజయ్ చంద్ర, నేనావత్ కుమార్,రమేష్ నాయక్, ఇంతియాస్, వల్లపు రమేష్, సుభాష్, కార్తిక్, సల్మాన్, ప్రవీణ్ కుమార్, అశోక్ కుమార్, నేతాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం

## దేవరకొండ ఎమ్మెల్యే ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్ర కుమార్

దేవరకొండ నవంబర్ 20 వార్త మిర్రర్ :దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది అని దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం దేవరకొండ పట్టణంలోని 15,19వ వార్డులలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి రక్షణ అని ఆయన తెలిపారు.కాంగ్రెస్,బీజేపీ నాయకులు వాడల్లో తిరగకుండా చెయ్యాలి అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలనను బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంతో పాటు దేవరకొండ నియోజకవర్గంలో మళ్ళీ భారీ మెజారిటీతో గులాబీ జెండా ను ఎగురవేయబోతున్నాం అని ఆయన తెలిపారు.అవగాహనతో ఆలోచించి నిర్ణయం తీసుకుని ఓటు వేయండి అని ఆయన తెలిపారు.బీజేపీ, కాంగ్రెస్ వాళ్ళ మాయ మాటలు నమ్మి మోసపోకండి అని ఆయన పిలుపునిచ్చారు.నవంబర్ 30వ తేదీన జరగనున్న ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు.నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లప్పుడూ సేవకుడానే అని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,వైస్ చైర్మన్ రహత్ అలీ,నీల రవి కుమార్,బాబా,జనీబాబా,బురన్,ఎన్ ఎన్ చారి,తదితరులు ఉన్నారు



## రైస్ మిల్లులలో వడ్లను తనిఖీ చేసిన డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 20రైస్ మిల్లు ల్లో రైతుల వివరాలు తప్పనిసరిగా ఎప్పటికప్పుడు నమోదు చేయాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.సోమవారం నాడు ఆయన ఆమన్ గల్ లో పలు రైస్ మిల్లు లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.మిల్లర్లు ఫామ్ బి లో రైతుల, వడ్ల వివరాలను నమోదు చేయాలని సూచించారు.లెవీ ధాన్యం మిల్లింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.



## సంక్షేమ పాలన బిఆర్ఎస్ తోనే సాధ్యం
## మన మండల బిడ్డ మల్లనను ఆశీర్వదించండి

ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు.. నడిగూడెం, వార్త మిర్రర్, నవంబర్ 20రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ తోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందని ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కోదాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శాసనసభ్యులు,బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపు కోసం గడపగడపకు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి అందాలన్న బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన అనేక సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలన్న, కోదాడ నియోజకవర్గంలో బొల్లం మల్లయ్య యాదవ్ ను గెలిపించాలన్నారు.ప్రతికుటుంబానికి పెద్దన్నగా ఉంటూన్న మండల ముద్దుబిడ్డ మల్లయ్య యాదవ్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయా లన్నారు.30 వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి గడపకు వెళ్లి అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య ,దేవబత్తిని సురేష్ ప్రసాద్, కాసాని వెంకటేశ్వర్లు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, మారుతి ఉపేందర్,దున్న సుధాకర్, భువనగిరి ఉపేందర్,అనంతుల మహేష్ గౌడ్, బొల్లం శీను ,దాసరి శీను, అఫ్జల్. గంగరాజు మండల గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మేడిపల్లి మరియు భీమారం
## మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించిన చల్మెడ

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, నవంబర్ 20:దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు అన్నాడు. గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా సోమవారం , భీమారం, మేడిపల్లి మండలాల్లోని మన్నెగూడెం, దమన్నపేట, కల్వకోట, వల్లంపల్లి, మాచాపూర్, మరియు మేడిపల్లిల్లో వేములవాడ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ ప్రచారం చేశాడు. ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీ నరసింహా రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, రాష్ట్రం సాధించిన తొమ్మిదన్నారేండ్లలో కాళేశ్వరం జలాలు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలతో పాటు రైతు బంధు, రైతు భీమా, ఆసరా పెన్షన్లు, బీడీ కార్మికులకు పెన్షన్లు, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వంటి ఎన్నో పథకాలు అందిస్తూ అనుక్షణం ప్రజల సంక్షేమానికి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నాడు. ఉమ్మడి రాష్ట్రంలో 200 ఉన్న గురుకుల పాఠశాలాలను 1000కి తీసుకువచ్చి నాణ్యమైన విద్యా, మెరుగైన వసతులు కల్పిస్తున్న ప్రభుత్వం బి.ఆర్.ఎస్ ప్రభుత్వామని, రేషన్ కార్డ్ లు ఉన్న ప్రతి ఒక్కరికి రూ.3వేలు అందించే సౌభాగ్య లక్ష్మీ పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, కేసీఆర్ భీమా ఇంటింటికి ధీమా పథకం నిరుపేదలకు అండగా నిలువనుందని అన్నాడు. మేడిపల్లి, భీమారం మండలాల పర్యటనకు వెళ్లిన చల్మెడ సమక్షంలో మన్నెగూడెం మాజీ ఎంపీటీసీ శంకర్, కల్వకోటలో కొంతమంది యువకులు, వల్లంపల్లి గ్రామానికి చెందిన హిందు సేన యూత్, వయోలైన్స్ యూత్, పెరుక సంఘం అధ్యక్షుడు, సభ్యులు కొంత మంది కాంగ్రెస్ మరియు బీజేపీలను వీడి చల్మెడ సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి లక్ష్మీ నరసింహా రావు కండువాలు కప్పి ఆహ్వానించారు...ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు వెళ్లిన చల్మెడకు స్థానిక మహిళ సోదరీమణులు బోనాలతో, బతుకమ్మలతో, మంగళహారతులతో తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. మేడిపల్లి మండలం కల్వకోట గ్రామంలో గంగపుత్ర సోదరులు వారి సంప్రదాయ పద్ధతిలో చల్మెడ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు , రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉప అధ్యక్షుడు బోయిన్పల్లి వినోద్ కుమార్ ,మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమా ,జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, మేడిపల్లి మండల మాజీ జెడ్పిటిసి కుందారం జలంధర్, మేడిపల్లి మండలం ఎంపీపీ దొనకంటి ఉమాదేవి –రాజ రత్నాకర్ రావు ,కథలాపూర్ మండల జడ్పిటిసి నాగ భూమయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి మరియు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు ,ఏఎంసీ మరియు ఫ్యాక్స్ చైర్మన్లు ,డైరెక్టర్లు టిఆర్ఎస్ కార్యకర్తలు ,నాయకులు పాల్గొన్నారు.



## మండల వ్యాప్తంగా కాంగ్రెస్ 6 గ్యారెంటీ లపై విస్తృత ప్రచారం
## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం
## బూతుకూరి వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

నడిగూడెం, వార్త మిర్రర్, నవంబర్ 20తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం తో పాటు రామాపురం, రత్నవరం, వల్లాపురం గ్రామాలలో కాంగ్రెస్ అమలు చేసే 6 గ్యారెంటీ లపై గడపగడపకు ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లపై విశేష స్పందన వస్తుందని కోదాడలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజ్, సర్పంచ్ లు గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, గుజ్జ అనసూయమ్మ, పగడాల పద్మా ప్రభాకర్ రెడ్డి,ఎంపీటీసీ గుండు శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, గ్రామ శాఖ అధ్యక్షులు బొల్ల నర్సిరెడ్డి, సోమగాని రవి, గురునాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి కాసాని వెంకన్న, వల్లపు రెడ్డి సురేందర్ రెడ్డి, పల్లా కళింగ రెడ్డి, వెంకటరెడ్డి, నాగయ్య అచ్చిరెడ్డి,గుజ్జ ఆంజనేయులు,పసుపులేటి వినివర్ధన్ బాబు, మొలుగూరి ఉపేందర్,శేఖర్ రెడ్డి, పల్లపు శ్రీనివాస్,రామ్ రెడ్డి,విజయ రామారావు, రాజు లింగయ్య, మల్లికార్జున్ నాగరాజు,రాము, పుల్లయ్య విజయ్ శ్రీకాంత్ దినేష్ చిన్న వెంకన్న, శివకృష్ణ వీరాచారి, భూపాల్, రషీద్, తెలుగుదేశం నాయకులు బూరుగడ్డ థామస్, పల్లపు నాగేశ్వరరావు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## దేవరకొండ లో భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభం

దేవరకొండ నవంబర్ 20 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ దేవరకొండ మండలం పార్టీ కార్యాలయన్ని సోమవారం నాడు ప్రారంభించిన మాజీ పార్లమెంట్ కన్వీనర్ మండల ఇంచార్జి నక్క వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా మండల అధ్యక్షులు పబ్బు సైదులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లో బిజెపి మరింత బలపడుతుందని ప్రస్తుతం ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గం లో బిజెపి పార్టీ విజయం సాధించడం దాదాపుగా ఖరారు అయిపోయిందని వారన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకురాలు వనం పుష్పలత మండల ఉపాధ్యక్షులు ఎర్ర బిక్షపతి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నేనావత్ అంజి నాయక్,ఎస్టీ మోర్చా స్టేట్ కార్యాలయం సెక్రటరీ వినోద్ రాథోడ్, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ మల్లేష్ నాయక్, అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు..



## నోముల దయానంద్ కు వాడ వాడల
## బ్రహ్మరథం పడుతున్న ప్రజలు లిమంచిరెడ్డి కాదు ముంచేరెడ్డి
## మల్ రెడ్డిది ముగిసిన చరిత్ర.
## దయానంద్ గౌడ్ గెలుపు ఖాయమే సాధు శ్రీనివాస్

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 20ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ పెద్దఅంబర్పెట్ మునిసిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా దయానంద్ గౌడ్ మాట్లాడుతూ 20 ఏళ్లక్రితం మల్'రెడ్డి రంగారెడ్డి ని చూసిన వాళ్లేవారు కాంగ్రెస్ కి ఓటు వేయరని, మల్'రెడ్డి రంగారెడ్డిది ఇబ్రహీంపట్నం లో ముగిన చరిత్ర అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ ఏజెంట్లు ఉన్నారని, సగం మంది కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు కేసీఆర్ ఫండింగ్ చేస్తున్నారని అన్నారు.కిషన్ రెడ్డి ఇంటిపేరు మాత్రమే మంచిరెడ్డి అని, అతను ముంచేరెడ్డి అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే వందల ఎకరాల భూములు కబ్జాపెట్టాడని అన్నారు. ఇటువంటి నేతలను మళ్ళీ మనం ఎన్నుకుంటే ఇబ్రహీంపట్నం మరో శతాబ్దకాలం వెనక్కి వెళ్తుందని అన్నారు. మోడీ సంక్షేమ పాలన మన రాష్ట్రంలో కావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడాలని దానికోసం మనం బిజెపికి ఓటువేసి బారి మెజారిటీతో బీజేపీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పెద్ద అంబర్పెట్ మునిసిపాలిటీ అధ్యక్షులు సాధు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇక్కడ కనీసం డ్రైనేజీ ఔట్ లెట్ లేదు, ఐదేళ్ల కింద ఎన్నికల సమయంలో చేస్తామని హామీ ఇచ్చారు, కానీ ఇప్పటికీ దిక్కులేదు. మళ్ళీ అదే హామీతో మళ్ళీ ఓట్లకోసం వస్తున్నారు బీఆరెస్ నేతలు. చేస్తామని హామీ ఇచ్చిన మంచిరెడ్డి ఇప్పటికి పత్తా లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, ఎన్. యాదగిరి రెడ్డి, అర్జున్ రెడ్డి, అంజయ్య యాదవ్, తట్టి అన్నారం కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా స్పోక్స్ పర్సన్ బాల్ రెడ్డి, కార్యదర్శి ఘంటా ప్రభాకర్ రెడ్డి, షకీల్ మీర్జా, రాజిరెడ్డి, మధు గౌడ్, జగదీశ్ గౌడ్, పిల్లి శ్రీనివాస్ యాదవ్, సురుకంటి రామ్ రెడ్డి, తల్లోజు కృష్ణమాచారి, పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## సిరికొండ గ్రామం లో 51 బూత్ లో గడప గడప కు బి ఆర్ యస్ సంక్షేమ పథకాలను వివరించిన కార్యకర్తలు

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 20జగిత్యాల జిల్లాకథలాపూర్ మండలం లోని సిరికొండ గ్రామంలో బి ఆర్ యస్ పార్టీ 51 బూత్ అధ్యక్షుడు ఎండి. ముజీబ్ అధ్వర్యం లో వేముల వాడ నియోజకవర్గ బి ఆర్ యస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహా రావు ను కారు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారితో గెలిపించాలని ప్రజలను వేడుకుంటున్నారు.అలాగే ప్రభుత్వం కొత్తగా మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అర్థమయ్యేలా ప్రతి పథకం పైన అవగాహనా ను కార్యకర్తలు, నాయకులు వివరించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ నాయకులు డోప్పల జలందర్,ప్రభురాజ్ కిషోర్, ముంజ దశ గౌడ్,జంబర్తి అశోక్, జగదీశ్, ఆకుల నర్సయ్య,మహిళా నాయకురాలు నాంపల్లి స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## అండర్ -17 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎన్నికైన విద్యార్థులు

నేరేడు గోమ్ము నవంబర్ 20 వార్త మిర్రర్ నేరేడు గోమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు సూర్యాపేటలో నిర్వహించే అండర్ –17 బాలికల క్రికెట్ విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు కే.ఇందు, ఎల్.ఈనుక, కే.స్రవంతి లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డి సుజాత పాఠశాల పిటి కే శ్రీను విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో క్రీడలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారి జీవితంలో క్రీడలు ఎదుగుదలకు తోడ్పడతాయని ఆమె అన్నారు. విద్యార్థులు అండర్ 17 రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆమె కోరారు.



## కుర్మేడ్ కాంగ్రెస్ పార్టీనుండి
## 50మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

చింతపల్లి, వార్తమిర్రర్ నవంబర్ 20చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 50మంది యువకులు ఎమ్మెల్యే అభ్యర్థి,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు.పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఆయన వెంట కుర్మేడు ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్ మరియు అండేకార్ అశోక్,మాజీ ఎంపిటిసి సోమప్ప, నాదిరి శ్రీశైలం,కురుమేడు గ్రామ శాఖ అధ్యక్షుడు చిక్కొండ పెద్దిరాజు,మల్లాచారి,శివరాజ్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ లో చేరిన
## చీపునుంతల గ్రామశీ వివిధ పార్టీల నాయకులు
## కండువా కప్పి ఆహ్వానించిన
## సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 20తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామానికి చెందిన 20 మంది వివిధ పార్టీల నుండి బీ.ఆర్.ఎస్ పార్టీలోకి రావడం జరిగింది.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్. శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు. నరోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, రాజేశ్వర్ రెడ్డి,రాజు,శ్రీరాములు,పర్వతాలు,తిరుపతిరెడ్డి,శేఖర్,బాలు,చెన్నకేశవులు,మధు,రామకృష్ణ,మహేష్,రాజు,కుమార్,నర్సింహ, తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి
## రాగానే ఆరు గ్యారంటీ లను వంద రోజులలో అమలు
## నాగార్జున సాగర్ కాంగ్రెస్ పార్టీ
## ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి

త్రిపురారం నవంబర్ 20 వార్త మిర్రర్:త్రిపురారం మండలం బొర్రాయిపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించిన నాగార్జున సాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌరవ శ్రీ జయవీర్ కుందూరు కి గ్రామ ప్రజలు, మహిళలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జయవీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ లను 100రోజులలో అమలు చేస్తుంది అని,అందులో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల 2500/- రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుంది.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో వంట గ్యాస్ 500/- రూపాయలకు అందిస్తుంది.రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు బస్ ప్రయాణం పూర్తిగా ఉచితం అని, అలాగే రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అని తెలియజేశారు.రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇల్లు లేని వారికి 5లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది, ఉద్యమకారులకు 250చ.గ. ఇంటి స్థలం ఇస్తుంది అని తెలియజేశారు.ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## తాండ్రియాల గ్రామం లో గడప గడప కు
## బి ఆర్ యస్ ప్రభుత్వ ఫలాలను వివరించిన కార్యకర్తలు

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 20జగిత్యాల జిల్లాకథలాపూర్ మండలం లోని తాండ్రియాల గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాల్క సంజీవ్ ఆధ్వర్యంలో వేముల వాడ నియోజకవర్గ బి ఆర్ యస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహా రావు ను కారు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారితో గెలిపించాలని ప్రజలను వేడుకుంటున్నారు.అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ, వాటిని అమలుచేస్తున్న విధానాలపై అవగాహనా ను కార్యకర్తలు, నాయకులు వివరించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ నాయకులు మాజీ ఎంపీటీసీ పానుగంటి భూమా గంగారాం,కాసారపు జలంధర్, పాలేపు రాజేష్, ఏ ఎంసీ డైరెక్టర్ రాచమడుగు గంగారావు, పానుగంటి తిరుజని, వంగ మహేందర్, రాచమడుగు రంజిత్ రావు,అశోక్, సంగెపు గంగరాజాం తదితరులు పాల్గొన్నారు.



# రవితేజ హిందీ సినిమా

టాలీవుడ్ నుంచి మరో హీరో బాలీవుడ్‌కు వెళ్తున్నారు. మాస్ హీరో రవితేజ హిందీలో నేరుగా సినిమా చేయబోతున్నాడని సమాచారం. రవితేజ నటించిన 'విక్రమార్కుడు', 'కిక్' వంటి సినిమాలు హిందీలో రీమేక్ అయ్యాయి. ఆయన ప్రతి తెలుగు సినిమా హిందీ డబ్‌తో ఉత్తరాది టీవీల్లో ప్రదర్శితమవుతుంటుంది. ఇలా రవితేజ అక్కడి ప్రేక్షకులకు పరిచితమే. రవితేజ బాలీవుడ్ డెబ్యూ మూవీ మల్టీస్టారర్‌గా తెరకెక్కనుంది. ఈ చిత్రంలో వరుణ ధావన్ మరో హీరోగా నటిస్తారని తెలుస్తున్నది. ఈ చిత్రాన్ని దగ్గుబాటి రానాతో కలిసి దర్శక నిర్మాత కరణ్ జోహార్ నిర్మిస్తారట. ఈ చిత్రాన్ని రూపొందించే బాధ్యతలు టాలీవుడ్ దర్శకుడే తీసుకుంటారని చెబుతున్నారు. ఇప్పటికే తెలుగు నుంచి రామ్‌చరణ్, ప్రభాస్, అల్లు అర్జున్, ఎన్టీఆర్ స్ట్రైట్ బాలీవుడ్ చిత్రాలను ప్రకటించారు. వీరి వరుసలో చేరబోతున్నారు రవితేజ.



# షాహిద్ సినిమా నుంచి రొమాంటిక్ పోస్టర్

ఐదేళ్ల క్రిందట వచ్చిన అర్జున్ రెడ్డి టాలీవుడ్ రూపు రేఖల్ని మార్చేసింది. శివ తర్వాత టాలీవుడ్ సినిమాను మలుపు తిప్పిన సినిమాగా అర్జున్ రెడ్డి నిలిచింది. ఇక ఇదే సినిమాను మూడేళ్ల క్రిందట సందీప్, షాహిద్ కపూర్‌తో తెరకెక్కించాడు. అక్కడ కూడా తిరుగులేని విజయం సాధించింది. అప్పటివరకు షాహిద్‌కున్న క్రేజ్ ఈ సినిమాతో డబుల్ అయింది. సోలోగా వంద కోట్ల మార్క్ దాటని షాహిద్‌ను ఏకంగా మూడొందల కోట్ల క్లబ్‌లో నిలబెట్టింది. ఈ సినిమా సక్సెస్‌తో షాహిద్ పారితోషికం కూడా రెట్టింపు అయింది. ఆ తర్వాత మళ్లీ జెర్సీ రీమేక్ చేశాడు. అయితే అది బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. విమర్శకుల ప్రశంసలు పొందినా.. కమర్శియల్‌గా డిజాస్టర్‌గా మిగిలింది.ప్రస్తుతం షాహిద్ రెండు సినిమాలను సెట్స్ మీదుంచాడు. అందులో జియో స్టూడియోస్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న రొమాంటిక్ డ్రామా ఒకటి. తాజాగా ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా చిత్రబృందం ఈ మూవీ ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేసింది. బైక్‌పై ఒకరిపై ఒకరు కూర్చున్న రొమాంటిక్‌లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. దీనిపై పలువురు నెటీజన్‌లు కబీర్ సింగ్ పోస్టర్‌లా ఉందంటూ కామెంట్స్ పెడుతున్నారు. కృతిసనన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను అమిత్ జోషి దర్శకత్వం వహిస్తున్నాడు. మాడోక్ ఫిల్మ్స్, జియో స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# పోలీస్ ఎన్‌కౌంటర్ కథ

తమిళ అగ్ర దర్శకుడు వెట్రిమారన్ రూపొందించిన 'విడుతలై-1' చిత్రం ఇటీవలే తమిళనాడులో ప్రేక్షకుల ముందుకొచ్చి విమర్శకుల ప్రశంసలందుకుంటున్నది. పీరియాడిక్ పోలీస్ క్రైమ్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. తాజాగా ఈ సినిమాను గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ పతాకంపై ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఈ నెల 15న విడుదలకానుంది ఈ సందర్భంగా శనివారం ట్రైలర్‌ను విడుదల చేశారు. విచారణ పేరుతో మహిళలను హింసకు గురిచేస్తున్న పోలీసులపై పెరుమాళ్ మాస్టర్ (విజయ్ సేతుపతి) పోరాటం..అతని కోసం పోలీసుల వేట నేపథ్యంలో ట్రైలర్ ఆసక్తిని పంచింది. దర్శకుడు వెట్రిమారన్ రియలిస్టిక్ టేకింగ్ ఆకట్టుకునేలా ఉంది. ఈ సినిమా తెలుగు ప్రేక్షకులను కూడా మెప్పిస్తుందని నిర్మాత తెలిపారు. ఈ సినిమాలో భవానీ శంకర్, ప్రకాష్‌రాజ్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, రాజీవ్ మీనన్, చేతన్ తదితరులు ప్రధాన పాత్రల్ని పోషించారు. ఇళయరాజా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు.





# ఒకే ఇంట్లో విజయ్ , రష్మిక?

కన్నడ సోయగం రష్మిక మందన్న దక్షిణాదితో పాటు హిందీలో కూడా సత్తా చాటుతున్నది. ప్రస్తుతం ఈ భామ చేతిలో పలు భారీ చిత్రాలున్నాయి. ఇటీవల తన జన్మదినోత్సవం సందర్భంగా రష్మిక మందన్న సోషల్‌మీడియాలో అభిమానులతో ముచ్చటించింది. ఈ సందర్భంగా ఓ అభిమాని 'విజయ్ దేవరకొండతో మీరు ప్రేమలో ఉన్నారని తెలిసింది. అంతేకాదు ఇద్దరు కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నారట కదా..' అని అడిగారు. దీనిపై రష్మిక మందన్న తనదైన హాస్య చతురతతో స్పందించింది. 'అయ్యో..ఈ విషయం గురించి ఎక్కువగా ఆలోచించకు బాబూ' అంటూ వ్యంగ్యంగా సమాధానమిచ్చింది. డేటింగ్ రూమర్స్‌పై విజయ్, రష్మిక అనేక ఇంటర్వ్యూల్లో స్పష్టత నిచ్చారు. ఇద్దరం మంచి స్నేహితులమని, తమ మధ్య ఎలాంటి లవ్‌ఎఫైర్ లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో 'పుష్ప-2' చిత్రంలో నటిస్తుండగా.. విజయ్ దేవరకొండ 'ఖుషి' చిత్రీకరణలో బిజీగా ఉన్నారు.

# అమీషాపై అరెస్ట్ వారెంట్



చెక్ బౌన్స్ కేసులో బాలీవుడ్ సీనియర్ నటి అమీషా పటేల్‌పై రాంచి సివిల్ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. అమీషా పటేల్ నిర్మాణ సంస్థ దేశీ మ్యూజిక్‌లో రాంచీ జిల్లాకు చెందిన అజయ్‌కుమార్ సింగ్ అనే వ్యక్తి పదేళ్ల క్రితం మూడుకోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టారు. ఓ సినిమా నిర్మాణంతో పాటు ప్రచారానికి ఈ డబ్బుల్ని వినియోగించాలని ఇద్దరి మధ్య ఒప్పందం కుదిరింది. అయితే సినిమా మధ్యలోనే ఆగి పోయింది. దీంతో అజయ్‌కుమార్ డబ్బు వాపస్ ఇవ్వాలని కోరాడు. ఈ నేపథ్యంలో అమీషాపటేల్ ఇచ్చిన రెండు చెక్స్ బౌన్స్ కావడంతో అజయ్‌కుమార్ సింగ్ కోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అమీషా పటేల్‌పై అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. తెలుగులో 'బద్రి' 'నాని' చిత్రాలతో అమీషా గుర్తింపు పొందింది.

# సల్మాన్ మూవీ ట్రైలర్‌కు ముహూర్తం ఫిక్స్..

దశాబ్ధాలుగా బాలీవుడ్ ఇండస్ట్రీని రారాజులా ఏలుతున్న సల్మాన్‌ను గత రెండేళ్లుగా వరుస ఫ్లాపులు ఇబ్బంది పెడుతున్నాయి. నిజానికి గతేడాది సల్మాన్ నుండి ఒక్క సినిమా కూడా రాలేదు. ఆ ముందటి ఏడాది రెండు సినిమాలు విడుదల కాగా.. రెండూ నిర్మాతలకు తేరుకోని నష్టాల్ని మిగిల్చాయి. దాంతో సల్మాన్ కొంచెం గ్యాప్ తీసుకుని రెండు సినిమాలతో అభిమానులలో ఉత్సాహం నింపడానికి రెడీ అయ్యాడు. సల్మాన్ ప్రస్తుతం రెండు సినిమాలు సెట్స్‌మీద ఉంచాడు. అందులో 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' ఒకటి. ఈద్ సందర్భంగా ఏప్రిల్ 4న ఈ మూవీ రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు, పాటలకు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్ డేట్‌ను ప్రకటించారు. ఈ సినిమా ట్రైలర్‌ను ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. వెంకటేశ్ కీలకపాత్ర పోషించనుండటంతో ఈ సినిమాపై ఇక్కడ కూడా మంచి హైపే ఉంది. ఫర్హాద్ సమ్‌జీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తుంది. టాలీవుడ్ అగ్ర నటుడు వెంకటేష్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా తమిళంలో సూపర్ హిట్టయిన వీరమ్‌కు రీమేక్‌గా తెరకెక్కుతుంది. తెలుగులో వీరుడొక్కడే పేరుతో డబ్బింగ్ అయింది. సల్మాన్ ఖాన్ తన సొంత బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. జగపతిబాబు కీలకపాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు దేవి ప్రసాద్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నడు.

# పులి అడుగులు వెనక్కి వేసిందంటే..

అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన 'పుష్ప' చిత్రం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ సినిమాతో అల్లు అర్జున్ పాన్ ఇండియా హీరోగా అవతరించారు. దీంతో సీక్వెల్‌గా వస్తున్న 'పుష్ప-2' (ది రూల్) చిత్రంపై భారీ అంచనాలేర్పడ్డాయి. నేడు అల్లు అర్జున్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 'హంట్ ఫర్ పుష్ప' పేరుతో కాన్సెప్ట్ వీడియోను విడుదల చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవిశంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తిరుపతి జైలు నుంచి తప్పించుకున్న పుష్ప కోసం పోలీసుల వేట, అడవిలో బుల్లెట్ గాయాలతో పుష్ప దుస్తులు కనిపించడం, పుష్పకు మద్దతుగా ప్రజలు చేపట్టిన నిరసన ప్రదర్శనలు హింసాత్మకంగా మారడం వంటి సంఘటనలతో కాన్సెప్ట్ వీడియో ఆద్యంతం ఆసక్తిని రేకెత్తించింది. 'అడవిలో జంతువులు రెండు అడుగులు వెనక్కు వేసాయంటే పులి వచ్చింది అని అర్థం. అదే పులి రెండు అడుగులు వెనక్కు వేసిందంటే పుష్ప వచ్చుండాడు' అంటూ పుష్ప పలికే డైలాగ్ హైలైట్‌గా నిలిచింది. 'పుష్ప' చిత్రంలో ఎర్రచందనం స్మగ్లర్స్ సిండికేట్ నాయకుడిగా ఎదిగిన పుష్ప..రెండో భాగంలో ప్రజల్ని ఆదుకునే రాబిన్‌హుడ్ తరహా పాత్రలో కనిపించడం ఆసక్తిని పెంచుతున్నది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: మిరేస్లో క్యూబా బ్రోకెజ్, సంగీతం: దేవీశ్రీప్రసాద్, పాటలు: చంద్రబోస్, సీఈఓ: చెర్రీ, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: సుకుమార్.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038

# మునుగోడు బీఆర్ఎస్ “బలం... బలగం” వీళ్ళే

**సంక్షేమ పథకాల లబ్ధిదారులే ఆ పార్టీ బలం**

**పటిష్టమైన కార్యకర్తల యంత్రాంగమే ఆ పార్టీ బలగం**

**గత 11 నెలల వ్యవధిలో**

**వందల కోట్ల రూపాయలతో మునుగోడు లో అభివృద్ధి పనులు**

**ఉప ఎన్నికల హామీలన్నీ నెరవేర్చడంలో కూసుకుంట్ల సక్సెస్**

**అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు**

**వివరిస్తూ ప్రచారంలో దూసుకు వెళ్తున్న బీఆర్ఎస్ కేడర్**

**ప్రచారంలో వెనుకబడిన కాంగ్రెస్, బిజెపి లు**











**( వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి )**

మునుగోడు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలం... బలగం ఎవరు అంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందిన లబ్ధిదారులు, పటిష్టమైన కార్యకర్తల యంత్రాంగమేనని ఆ పార్టీ నేతలంటున్నారు . ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు కచ్చితంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పై ఉన్న నమ్మకంతో మరొకసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కే ఓటు వేస్తారని ధీమాగా చెబుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు దాదాపుగా 42 వేల పైచిలుకు మంది ఉంటారంటున్నారు. ఇందులో వృద్ధాప్య పింఛన్లు, వితంతు పింఛన్లు, రైతు బంధు, దళిత బంధు, తాజాగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన బీసీ బందు, మైనార్టీ బందు, గృహ లక్ష్మీ పథకాలతో పాటు, గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు చెరువుల్లో చేపల విడుదల వంటి పథకాల ద్వారా లబ్ధి పొందిన వారేనని చెబుతున్నారు. వీరిలో 60 శాతం మంది, ఇతర రాజకీయ పార్టీలు ఎంతగా ప్రలోభాలు పెట్టిన ఖచ్చితంగా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించేందుకు ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక పార్టీకి ప్రతి గ్రామంలో పటిష్టమైన కార్యకర్తల యంత్రాంగం ఉందని, వారు ఎలాగో పార్టీ అభ్యర్థి విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తారని అంటున్నారు . పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులతో పాటు వారి బంధువుల కూడా కారు గుర్తుకే ఓటు వేస్తారని చెబుతున్నారు.. ఏతవాతా ఎలా చూసుకున్నా మునుగోడు లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు . ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై 10, 309 మెజారిటీతో విజయం సాధించారని, ఈసారి అంతకంటే రెట్టింపు ఓట్లతో విజయం సాధిస్తారని పేర్కొంటున్నారు . ఈ ఏడాది కాలంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గ పరిధిలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు . ప్రతి గ్రామంలో సిసి రోడ్లను నిర్మించడం జరిగిందని పేర్కొంటున్నారు. సీసీ రోడ్డు నిర్మాణం జరగని గ్రామం అంటూ మునుగోడు నియోజకవర్గ పరిధిలోనే లేదని, ప్రతి గ్రామంలోని అంతర్గత రోడ్లను సిసి రోడ్లుగా మార్చిన ఘనత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఉప ఎన్నికల్లో ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడంలో ఆయన సఫలీకృతులయ్యారని చెబుతున్నారు. గత ఏడాది కాలంగా నియోజకవర్గ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ, బిఆర్ఎస్ శ్రేణులు ప్రచారంలో దూసుకు వెళుతున్నాయి. ఎక్కడ ఏ ఊరిలో చూసినా అభివృద్ధి పనులు కనిపిస్తుండడంతో... ప్రజలు కూడా ఆ పార్టీ శ్రేణులు జపిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల మంత్రానికి ముగ్ధులవుతున్నారు. బీఆర్ఎస్ ప్రచార దూకుడును అందుకోవడంలో ప్రత్యర్థులైన కాంగ్రెస్, బిజెపి వెనుకంజలో ఉన్నాయన అనడంలో అతిశయోక్తి లేదు. ప్రచార పర్వంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు లభిస్తున్న ఆదరణ చూస్తే, మరొకసారి మునుగోడు గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమేమోనని అనిపిస్తోందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.







- మునుగోడు నియోజకవర్గంలో 2022 ఉప ఎన్నిక నాటికీ మొత్తం 2,41,855 మంది ఓటర్లు ఉన్నారు.
- ఇందులో 1,21,720 మంది పురుషులు, 1,20,128 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.
- ఉప ఎన్నికల్లో 2,25,192 ఓట్లు పోల్ కాగా, బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి 97, 006 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి 86,697 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన పాల్వాయి స్రవంతికి 23,906 ఓట్లు వచ్చాయి.
- మునుగోడు ఉపఎన్నిక నవంబర్ 3న జరగగా 93.13 శాతం పోలింగ్ నమోదయింది.
- ఈ నియోజకవర్గంలో మొత్తం 2,41,805 ఓట్లు ఉండగా, 2,25,192 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా, 686 పోస్టల్ ఓట్లు పోలయ్యాయని ఎన్నికల అధికారులు వెల్లడించారు.





## జోరుగా సాగుతున్న బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**రాజాపూర్ మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

వార్త మిర్రర్ జడ్చర్ల : జడ్చర్ల అభివృద్ధి ప్రదాత చర్ల కోల లక్ష్మారెడ్డి నాయకత్వానికి మద్దతుగా ఉంటూ బిఆర్ఎస్ పార్టీకే మా ఓటు అంటూ నాయకులకు మరింత ఉత్సాహం ఇస్తున్నారు.గడప గడపకు లక్ష్మన్న ప్రచారంలో కూడా లక్ష్మన్నకు బ్రహ్మరథం పట్టిన గ్రామ ప్రజలు అలాగే రాజాపూర్ మండల కేంద్రంలో ప్రచారంలో భాగంగా రాజాపూర్ గ్రామ సర్పంచ్ బచ్చిరెడ్డి గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రచారంలో భాగంగా మాట్లాడుతు కాంగ్రెస్ వస్తే మళ్లీ చీకటి రోజులే వస్తాయి... గత ప్రభుత్వాలు కనీసం తాగునీళ్లయిన ఇచ్చాయా?... రైతుల గోసను ఎవరైనా పట్టించుకున్నారా... దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నా ఏకైక రాష్ట్రం తెలంగాణ.. మళ్లీ మన కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విడతలవారీగా పెన్షన్లు ఐదువేలకు పెంచుతాం.. రైతుబంధును ఏడాదికి ఎకరాకో 16 వేలకు పెంచుతాం.. ప్రతి ఇంటికి ఐదు లక్షల కేసీఆర్ బీమా పథకాన్ని వర్తింపజేస్తాం.. గత తొమ్మిదేళ్ల పాలన చూసారు.. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు మీ ముందరే ఉన్నాయి ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోండి... ఎలక్షన్లప్పుడు వచ్చి ఉచిత హామీలు ఇచ్చే టూరిస్టుల మాటలు నమ్మి మోసపోయి గోసపడొద్దు కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ సర్పంచ్ బచ్చిరెడ్డి అన్నారు అలాగే రైతుబంధు అధ్యక్షులు హనుమ గల్లా నర్సింలు ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ మహిళలతో కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజారిటీతో గెలిపించండి అని కోరారు. అలాగే బంగారు తెలంగాణలో భాగంగా ప్రతి గ్రామం ఎంతగానో ఆర్థిక అభివృద్ధి చెంది ప్రతి ఇంటికి కారు బైకు కంపల్సరిగా ఉందని చిన్న పండగను కూడా చాలా బ్రహ్మాండంగా తెలంగాణ ప్రజలు నిర్వహించుకుంటున్నారని ఇదంతా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ వాళ్లనే అయిందని. బంగారు తెలంగాణలో రాబోయే రోజుల్లో ప్రజలు బంగారు వడ్డాణాలు కూడా పెట్టుకునే రోజు వస్తుందని అందుకే కారు గుర్తుకు ఓటేసి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపించుకోవాలని ఆయన అన్నారు. ప్రజలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## లారీ డ్రైవర్ నిర్లక్ష్యం హెూంగార్డు మృతి

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్20 : అజాగ్రత్తగా లారీ నడిపి హెూంగార్డు మృతికి కారణమైన సంఘటన ఇబ్రహీంపట్నం మండలంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే పోలీసుల కథనం ప్రకారం ఆదర్ల సత్తయ్య తండ్రి పెంటయ్య వయసు 50. గ్రామం కొలనుగూడ, కందుకూరు మండలం, రంగారెడ్డి జిల్లాకు చెందిన ఆదర్ల సత్తయ్య రోజు మాదిరిగానే తెల్లవారుజామున ఇంటి నుండి తన ద్విచక్ర వాహనంపై ఫలక్ నుమా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించడానికి బయలుదేరారు. మార్గమధ్యంలోకి రాగానే ఇబ్రహీంపట్నం మండలం పోచారం రైస్ మిల్ సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న బి.ఆర్ నెం ఏపీ- 29 -వి- 9169 నెంబర్ గల లారీని డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంతో నడిపి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా శరీరం మొత్తం చిద్రమై ప్రమాదం జరిగిన స్థలంలో అక్కడికక్కడే మరణించడం జరిగింది. సంఘటన స్థలంలో దారిన వెళ్లే స్థానికులు చరవాణిలో సత్తయ్య కుమారుడు ఆధర్ల సాయికిరణ్ కు సమాచారం చేరవేయగా పూటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి తండ్రి శవాన్ని చూసుకుని కన్నీరు మున్నీరయ్యారు. లారీని అజాగ్రత్తగా నడిపి తన తండ్రి మరణానికి కారణమైన లారీ డ్రైవర్ పై ఫిర్యాదు చేయగా ఇబ్రహీంపట్నం ఎస్సై మారయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## ఓటు హక్కును ప్రజలు నిర్భయంగా వినియోగించుకోవాలి

### హుస్నాబాద్ సి ఐ కిరణ్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 20 : ప్రజలు నిర్భయంగా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించువాలని హుస్నాబాద్ సిఐ కిరణ్ అన్నారు.సోమవారం రోజున కోహెడ మండలంలోని రామచంద్రపూర్, వరుకోల్, నరాయణపూర్,గొట్లమిట్ట,సిసి పల్లి, మైసంపల్లి,కచాపూర్ ఆయా గ్రామాలలో జాతీయ రహదారుల వెంట హుస్నాబాద్ సిఐ కిరణ్,కోహెడ ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో పాలమిలటరి బలగాలు కవాతు నిర్వాహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,పాలమిలటరీ బలగాలు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038